

పండగ పూట పడిగాపులు

పల్లెళ్లకు బస్సులు లేక అవస్థలు ..

బస్‌ల కోసం గంటల నిరీక్షణ

వచ్చిన బస్‌లలో చోటు కరువు ..

ప్రత్యేక బస్సులు పట్టణాలకే

ఆర్టీసీ ముందస్తు ప్రణాళిక అవసరం



2లో

కరీంనగర్ బిసినెస్, ప్రభాతవార్త: పండుగ పూట సొంతూరికి వెళ్లాలంటేనే ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు ప్రకటనలు చేస్తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల వైపు వెళ్లే పల్లెవెలుగు బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. బస్టాండ్లలో రద్దీ పెరిగిపోతుండగా, వచ్చిన బస్ లలో కాలు పెట్టే పరిస్థితి లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాఖీ పౌర్ణమి నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారి సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. కానీ స్పెషల్ బస్సులు ఎక్కడ? అన్న ప్రశ్న గ్రామీణ ప్రయాణికుల నుంచి వినిపిస్తోంది.



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 29, ఆగస్టు 2026 16 పేజీలు

సింగరేణి బొగ్గు

2లో

- బొగ్గు నుంచి విద్యుత్ వరకు భారీ ప్రణాళికలు
- కర్ణాటకలో బంగారం, రాగి అన్వేషణకు అడుగు
- ఒడిశాలో 2,400 మెగావాట్ల విద్యుత్ కేంద్రం
- రాజస్థాన్‌లో మరో 3,100 మెగావాట్ల ప్రాజెక్టులు
- కార్మికుల 23 డిమాండ్లపై కీలక ఒప్పందం

గోదావరిఖని, ప్రభాత వార్త: బొగ్గు ఉత్పత్తికే పరిమితమైన సింగరేణి ఇప్పుడు బహుముఖ విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. బొగ్గు గనుల నుంచి విద్యుత్ ఉత్పత్తి, పునరుత్పాదక ఇంధనం, ఇతర ఖనిజాల అన్వేషణ వరకు కార్యకలాపాలను విస్తరించేలా వరుస ఒప్పందాలు, ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. కర్ణాటక, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్టులకు ప్రణాళికలు సిద్ధం చేయడంతో సంస్థ భవిష్యత్ వ్యాపార విస్తరణకు బాటలు పడుతున్నాయి. మరోవైపు కార్మికుల సంక్షేమానికి సంబంధించిన కీలక డిమాండ్లపై ఒప్పందం కుదరడం ప్రాధాన్యం సంతరించుకుంది.



2లో

సీఎంఆర్ డిఫాల్ట్ మిల్లర్లపై కేసులు

రూ.12.28 కోట్ల మేర బకాయిలు.. కఠిన చర్యలకు కలెక్టర్ ఆదేశం

పవన సుత రైస్‌మిల్ యజమాని, మరో మిల్లర్‌పై కేసు నమోదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వానికి సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం అప్పగించడంలో డిఫాల్ట్‌కు పాల్పడిన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష స్పష్టం చేశారు. ప్రభుత్వ ధాన్యం విషయంలో నిర్లక్ష్యం వహించినా, బియ్యం అప్పగించడంలో జాప్యం చేసినా ఉపేక్షించేది లేదని తెలిపారు. డిఫాల్ట్ మిల్లర్లపై కేసుల నమోదుతో పాటు బకాయిల రికవరీకి చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

2లో





బీజేపీ ప్రముఖులకు రాఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:అన్నాచెల్లెళ్ల అనుబంధా నికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పర్వదినాన్ని పురస్క రించుకొని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి పలువురు బీజేపీ ప్రముఖులను హైదరాబాద్ లోని వారి నివాసాల్లో కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌లను ఈరోజు వారి నివాసాల్లో కలిసి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



2లో

చొప్పదండిలో అభివృద్ధి మంత్రం

ప్రజలను కనురెప్పలా అనునిత్యం

సేవకుడిలా చొప్పదండి

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రస్థానం

ప్రజలతోనే ప్రయాణం... ప్రజాసేవలోనే

ప్రస్థానం



చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్రంలో నిధుల కొరతను అధిగమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులను ప్రత్యేకంగా తీసుకువస్తూ నియోజకవర్గం అభివృద్ధి మంత్రంగా, ప్రజలను కనురెప్పల కాపాడుతూ అనునిత్యం వారికి సేవకుడిలా ముందుకు సాగుతున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరు పట్ల నియోజక వర్గ ప్రజలు సంతృప్తికరంగా ముందుకు సాగుతున్నడం అభినందనీయం.

సీఎంఆర్ డిఫాల్ట్ మిల్లర్లపై కేసులు

మొదటిపేజీ తరువాయి

2,821 మెట్రిక్ టన్నుల బియ్యం బకాయి

మంథని మండలంలోని రావికంటి పవన్‌కుమార్ యాజమాన్యంలోని పవన సుత రైస్‌మిల్లుకు ఖరీఫ్, రబీ 202122 సీజన్లలో 5,798.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. దీనికి అనుగుణంగా 3,891.295 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా.. ఇప్పటివరకు ఎఫ్‌సీఐ, టీజీఎస్‌సీ ఎస్‌సీఎల్‌కు 1,069.380 మెట్రిక్ టన్నులు మాత్రమే అందించినట్లు పేర్కొన్నారు. దీంతో 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి ఉన్నట్లు తెలిపారు. ఇది 4,211.813 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సమానం కాగా.. దాని విలువ రూ.9,82,51,492గా నిర్ధారించినట్లు వెల్లడించారు. దీనికి 25 శాతం పెనాల్టీగా రూ.2,45,62, 873 కలిపి.. మొత్తం డిఫాల్ట్ విలువను రూ.12,28,14 ,365గా నిర్ధారించినట్లు తెలిపారు.

మరో మిల్లర్ పాత్రపైనా కేసు

రబీ 202122లో పవన సుత రైస్‌మిల్లుకు కేటాయించిన ధాన్యాన్ని మంథని లోని లక్ష్మీ ఎంఆర్ఎం, సూరయ్యపల్లి మిల్లుకు తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి పీపీసీల ద్వారా సమర్పించిన ట్రక్ చిట్టీలు, జాయింట్ సంతకాలను అధికారులు పరిశీలించినట్లు పేర్కొన్నారు. ధాన్యం స్వీకరణ, అంగీకారానికి సంబంధించిన ట్రక్ చిట్టీల్లో లక్ష్మి ఎంఆర్ ఎం సూరయ్యపల్లి భాగస్వామి వొల్లాల నవీన్‌కుమార్ సంతకాలు ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. దీంతో ఈ వ్యవహారంలో ఆయన పాత్రపై కూడా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. పవన సుత రైస్‌మిల్ యజమాని రావికంటి పవన్‌కుమార్, లక్ష్మీ ఎంఆర్ఎం భాగస్వామి వొల్లాల నవీన్‌కుమార్‌పై కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

డిఫాల్టర్లకు ఉపేక్ష లేదు

ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం విషయంలో డిఫాల్ట్‌కు పాల్పడే మిల్లర్ల పై ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడంతో పాటు బకాయిల రికవరీ, ఇతర చట్టపరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.

పండగ పూట పడిగాపులు

మొదటిపేజీ తరువాయి

పల్లెల్లకు బస్సులు లేక అవస్థలు

పండుగ రద్దీ అంటే కేవలం ప్రధాన నగరాలు, జిల్లా కేంద్రాల మధ్యన మాత్రమే ఉండదు. పట్టణాల నుంచి మండల కేంద్రాలకు, అక్కడి నుంచి గ్రామాలకు వెళ్లే రూట్లలోనూ రద్దీ భారీగా ఉంటుంది. ప్రత్యేక బస్సుల కేటాయింపులో గ్రామీణ రూట్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తక్కువ సర్వీసులు ఉన్న గ్రామీణ మార్గాలలో సాధారణ బస్ లపైనే పండుగ రద్దీ మొత్తం పడుతోంది.

బస్ ల కోసం గంటల నిరీక్షణ

పట్టణాల నుంచి మండల కేంద్రాలకు, అక్కడి నుంచి పల్లెలకు వెళ్లే ప్రయాణికులే ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక బస్సు కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. బస్ రాగానే ఒక్కసారిగా ప్రయాణికులు ఎగబడుతుండటంతో బస్టాండ్ లు, బస్‌స్టాప్‌లు కిక్కిరిసిపోతున్నాయి. వృద్ధులు, మహిళలు, చిన్నారులతో వచ్చిన కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. చేతుల్లో సామాన్ లు, ఒడిలో పిల్లలు, ముందుకు కదలలేని రద్దీ, బస్సు కోసం ఆత్రుతగా ఎదురుచూపులు, ఇదీ పండుగ వేళ ప్రయాణికుల దుస్థితి.

వచ్చిన బస్సులలో చోటు కరువు

సాధారణ రోజుల్లో ప్రయాణికుల సంఖ్యకు సరిపోయే సర్వీసులు పండుగ వేళ సరిపోవడం లేదు. ఫలితంగా ఒక బస్సు కోసం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఎదురు చూస్తున్నారు. బస్ రాగానే కిక్కిరిసిపోవడంతో కొందరు ఎక్కలేకపోతున్నారు. తదుపరి బస్సు కోసం మళ్లీ గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక బస్సులు పట్టణాలకే

రాష్ట్రవ్యాప్తంగా రద్దీని దృష్టిలో పెట్టుకుని 5 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మరో 240 ప్రత్యేక బస్సులు పెంచినట్లు అధికారులు వెల్లడించారు. ఆర్టీసీ ప్రతిష్టను చూపించుకునే ప్రకటనలో, అత్యధిక లాభాలు తెచ్చే సర్వీస్ లు నడపడమాత్రమే ఆర్టీసీ బాధ్యత కాదని, అవసరమైన సమయంలో అవసరమైన రూట్ లలో ప్రయాణికులకు బస్ సౌకర్యం కూడా వారి భాధ్యతనే అని ప్రజలు అంటున్నారు. ఆర్టీసీ ముందస్తు ప్రణాళిక అవసరంప్రత్యేక బస్సులు ఏ రూట్ లలో నడుస్తున్నాయి? గ్రామీణ ప్రాంతాలకు ఎన్ని సర్వీసులు కేటాయించారు? రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను ఎప్పుడు మళ్లిస్తున్నారు? వంటి అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పండుగ రద్దీ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా పరిధిలోని గ్రామీణ రూట్ లపై ఆర్టీసీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలను గుర్తించి అదనపు సర్వీసులు ఏర్పాటు చేయాలని, బస్టాండ్ లు, ప్రధాన బస్‌స్టాప్‌ల వద్ద ప్రత్యేక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజలతోనే ప్రయాణం...

ప్రజాసేవలోనే ప్రస్థానం

చొప్పదండిలో అభివృద్ధి మంత్రం

ప్రజలను కనురెప్పలా అనునిత్యం

సేవకుడిలా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రస్థానం

చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్రంలో నిధుల కొరతను అధిగమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులను ప్రత్యేకంగా తీసుకువస్తూ నియోజకవర్గం అభివృద్ధి మంత్రంగా, ప్రజలను కనురెప్పల కాపాడుతూ అనునిత్యం వారికి సేవకుడిలా ముందుకు సాగుతున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరు పట్ల నియోజకవర్గ ప్రజలు సంతృప్తికరంగా ముందుకు సాగుతున్నడం అభినందనీయం. ముఖ్యంగా నియోజకవర్గంలోని అతి ప్రధాన సమస్య నారాయణపూర్ రిజర్వాయర్ అభివృద్ధికి 20 కోట్ల నిధులను మంజూరి చేయించడంతోపాటు, నిర్వాసితులకు పరిహారం 23. 50 కోట్లు మంజూరు చేయించడం కోసం కట్ట అభివృద్ధి, బండు పటిష్టం, గ్రావిటీ కాలువల పూర్తి చేయడానికి మరో 20 కోట్లను మంజూరి చేయించి ప్రధాన సమస్యను ఒక కొలిక్కి తీసుకువచ్చారు. ఎన్నో ఏళ్లుగా చొప్పదండి మండలంలోని వీరం రాజయ్య పల్లె ప్రజలు రోడ్డు సౌకర్యానికి దూరమై నరకయాతన అనుభవిస్తున్న ఆ పల్లె ప్రజల బాధల తీర్చేందుకు పత్తిపాక ఎక్స్ రోడ్ నుంచి కీచులాటపల్లి ఎక్స్టెన్షన్ రహదారి వీరం రాజయ్య పల్లె వరకు 1100 మీటర్ల రోడ్డు నిర్మాణం ఒక కోటి 50 లక్షల ప్రతిపాదనలు పంపి పనితనాన్ని చాటుకున్నారు. చొప్పదండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులను గత ప్రభుత్వం ప్రారంభించే వదిలేస్తే 25 కోట్ల నిధులను మంజూరు చేయించి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోని గల్ఫ్ వెళ్లినవారు ప్రమాదంలో అక్కడ మృతి చెందితే వెంటనే స్పందించి స్వయంగా గల్ఫ్ వెళ్లి అక్కడి ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అనుసంధానం చేసి ఒప్పించి మూడు రోజుల్లోనే మృతదేహాలను స్వస్థలాలకు తీసుకురావడంలో ఎమ్మెల్యే సత్యం కృషి తెలంగాణ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. అత్త గల్ఫ్ లో కంపెనీ యజమాన్యాన్ని ఒప్పించి మృతిచెందిన 7 ఊరికి, గాయపడ్డ 9 మందికి 2.60 కోట్ల ప్యాకేజ్ అని ఇప్పించి వారి ఉన్నతిని చాటుకున్నారు. కొడిమ్యాలలో కుక్కల దాడిలో గొర్రెల మృతి చెందితే వారికి అండగా నిలిచి భరోసా కల్పించి వెంటనే కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వం ద్వారా పరిహారం అందించారు. రామడుగు మండలం దేశరాజ్ పల్లి గ్రామంలో రైల్వే లైన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాల పట్టాలను అందజేశారు. మల్యాల మండలంలో తల్లిని కోల్పోయిన నలుగురు చిన్నారులను చేరదీసి వారికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో బస్సు సౌకర్యం లేని ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించి ప్రజలతోనే ప్రయాణం అని నిరూపించారు. నియోజకవర్గంలో ఎవరు మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి భరోసా కల్పించడమే కాకుండా ఆర్థికంగా చేయూతనందిస్తూ వస్తున్నారు. మరో ప్రక్క నియోజకవర్గంలోని నిరుపేదలు ప్రమాదాల బారిన, అనారోగ్యాల బారిన పడి కార్పోరేట్ వైద్యం చేయించుకోలేక దీనస్థితిలో ఉన్నవారికి లక్షల్లో ఎల్ఓసి లను అందజేస్తూ వారి కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారు. చొప్పదండి నియోజకవర్గం ను విద్యా హబ్ గా తీర్చిదిద్దేందుకు గంగాధరలో డిగ్రీ కళాశాల మంజూరు చేయించారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో మంజూరి చేయించారు. నియోజకవర్గంలోని పాలు మండలాల్లో అంతర్గత రోడ్లకు నిధులు మంజూరు చేయించారు. ఆర్నకొండ నుండి గోపాల్రావుపేట మీదుగా మల్యాల వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయడంలో ప్రధాన పాత్ర పోషించడమే కాక, నిధులను మంజూరు చేయించి పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. చొప్పదండి మండలంలోని మెట్ట ప్రాంతాలకు నిరందించే మోతే రిజర్వాయర్ నుండి కాలువ పనులకు నిధులు మొదటి విడత మంజూరు చేయించి పనులు జరిగేలా కృషి చేశారు. నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ఎవరికి ఆపద వచ్చిన క్షణం ఆలోచించకుండా వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తుండడంతో మేడిపల్లి సత్యం .. ప్రజాసేవలోనే ప్రస్థానంగా ముందుకు సాగుతున్నారు.



సింగరేణి జోరు..!

మొదటిపేజీ తరువాయి

కర్ణాటకలో బంగారం.. రాగి అన్వేషణ..

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వేలంలో కర్ణాటకలోని రాయచూరు జిల్లా లింగదహళ్లి ప్రాంతంలోని దేవదుర్గ్ బంగారం, రాగి ఖనిజ బ్లాక్ అన్వేషణ హక్కులను సింగరేణి దక్కించుకుంది. దీంతో బొగ్గు వెలికితీతతోపాటు విలువైన ఇతర ఖనిజాల అన్వేషణ రంగంలోకి సంస్థ అడుగుపెట్టింది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో అన్వేషణ సర్వే పనులు ప్రారంభం కావడం ఈ విస్తరణకు శ్రీకారం చుట్టింది.

కర్ణాటక విద్యుత్ రంగంలో భాగస్వామ్యం .....

కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ దక్కించుకున్న బొగ్గు బ్లాకుల్లో మైనింగ్ కార్యకలాపాలు చేపట్టేందుకు సింగరేణి జాయింట్ వెంచర్ ఏర్పాటు ప్రతిపాదించింది. రెండు ప్రభుత్వ రంగ సంస్థలు కలిసి కార్యకలాపాలు చేపట్టేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. కర్ణాటకలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఏటా 10.54 మిలియన్ టన్నుల బొగ్గును నిరంతరాయంగా సరఫరా చేసేలా ఒప్పందాలు జరగడం సంస్థకు మరో కీలక ముందడుగు.

ఒడిశాలో విద్యుత్ సామర్థం పెంపు .....

నైనీ బొగ్గు బ్లాక్‌కు అనుసంధానంగా ఒడిశాలో 2,400 మెగావాట్ల అల్ట్రా సూపర్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు దిశగా సింగరేణి అడుగులు వేస్తోంది. దీనికి తోడు 2,500 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టులను ఇందులో భాగంగా చేపట్టనున్నారు. ఇందుకోసం ఒడిశా ప్రభుత్వ సంస్థ ఇపికాల్‌తో ప్రాథమిక ఒప్పందాలు కుదిరాయి.

రాజస్థాన్‌లో 3,100 మెగావాట్లు .....

రాజస్థాన్ విద్యుత్ శాఖతో కలిసి మొత్తం 3,100 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని సింగరేణి ఒప్పందం చేసుకుంది. ఇందులో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్, 1,500 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు ఉన్నాయి. సంప్రదాయ విద్యుత్‌తోపాటు సౌర విద్యుత్‌పై దృష్టి పెట్టడం ద్వారా భవిష్యత్ ఇంధన అవసరాలకు అనుగుణంగా సంస్థ తన ప్రణాళికలను విస్తరిస్తోంది.

కార్మికుల డిమాండ్లకు పరిష్కారం ....

సింగరేణి విస్తరణతోపాటు కార్మిక సంక్షేమంపైనా యాజమాన్యం దృష్టి సారించింది. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ సమ్మె నోటీసు నేపథ్యంలో హైదరాబాద్‌లో రీజినల్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చల్లో 23 కీలక డిమాండ్లపై ఒప్పందం కుదిరింది. పెండింగ్ సమస్యల పరిష్కారంతోపాటు కార్మికులకు ఆర్థిక, ఉద్యోగ, వైద్య, భద్రతాపరమైన ప్రయోజనాలు కల్పించే అంశాలకు ప్రాధాన్యం లభించినట్లు సంఘం నేతలు తెలిపారు.బొగ్గు ఉత్పత్తి సంస్థగా మొదలైన సింగరేణి.. ఇప్పుడు ఖనిజ అన్వేషణ నుంచి థర్మల్, సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ వరకు విస్తరించే దిశగా అడుగులు వేస్తుండటం సంస్థ భవిష్యత్ ప్రస్థానంలో కీలక మలుపుగా మారుతోంది.

బీజేపీ ప్రముఖులకు రాఖీ

రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి పలువురు బీజేపీ ప్రముఖులను హైదరాబాద్‌లోని వారి నివాసాల్లో కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌లను ఈరోజు వారి నివాసాల్లో కలిసి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి మాత్రమే కాకుండా సోదరభావం, పరస్పర విశ్వాసం, ఆత్మీయత, సమాజ ఐక్యతకు ప్రతీక అని కందుల సంధ్యారాణి పేర్కొన్నా రు. మన కుటుంబాల మధ్య ఉన్న ప్రేమాభిమానాలు సమాజం మొత్తం విస్తరించి, ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. దేశ రక్షణ, ప్రజా సేవ, సమాజ సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులకు రాఖీ కట్టి వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ రాఖీ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని, ఆత్మీయతను నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.



ఘనంగా వైకుంఠ ఉత్సవాలు ప్రారంభం

పాల్గొన్న మాజీమంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హైదరాబాద్ నాంపల్లిలోని రామ్ ప్రతాప్ పిట్టి భవన్‌లో గల లక్ష్మీనారాయణ స్వామి బాలాజీ మందిరంలో ప్రముఖ వ్యాపారవేత్త ప్రమోద్ అగర్వాల్ ఆధ్వర్యంలో వైకుంఠ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆగస్టు 25 నుంచి 30వ తేదీ వరకు కొనసాగే ఈ ఆధ్యాత్మిక ఉత్సవాల్లో మాజీ సీనియర్ మంత్రి,మాజీ తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిసెల రాజేశం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తమిళనాడుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు తోతాద్రి రామానుజ జీయర్ స్వామీజీని దర్శించుకుని ఆశీస్సులు పొందిన ఆయన,అనంతరం స్వామివారి దివ్య హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మినేని వికాస్ కూడా పాల్గొని స్వామీజీ ఆశీర్వచనాలు అందుకున్నారు.అనంతరం గోడిసెల రాజేశం గౌడ్ మాట్లాడుతూ మన సమాజంలో సంస్కృతి,



సంప్రదాయాలు ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో ఇటువంటి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రజల్లో భక్తిభావం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఈ వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు. తోతాద్రి రామానుజ జీయర్ స్వామీజీ దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్క కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు.

శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షణ

-కన్నుల పండువగా గిరి ప్రదక్షణ

-అధిక సంఖ్యలో భక్తులు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద ఆరవ గిరి ప్రదక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, కన్నుల పండువగా అత్యంత భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షణ నిర్వహించి,శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,జూలపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ జెకె యాదవ్ ఎండోమెంట్ ఆఫీసర్ ప్రభాకర్, అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,వివిధ గ్రామాల సర్పంచులు కుంటూరి అంజమ్మ లక్ష్మణ్,మార్కెట్ చైర్మన్ మాజీ పాఠకుల అనిల్,జూలపల్లి ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,వార్డు సభ్యులు రంగు



చంద్రకళ,రాజ్ కుమార్,కల్లెపల్లి స్వామి,చొప్పరి రమేష్,జక్కని శంకరయ్య, ఉయ్యాల వెంకటేష్ గౌడ్,కంకణాల శ్రీనివాస్,మద్దెల నరేష్,ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు,శ్రీనివాసచార్యులు,వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మంద అంజయ్య ఆలయానికి మైక్ సెట్ అందించారు.పులిహోర దాత ఉయ్యాల వెంకటేష్ గౌడ్ ఇవ్వడం జరిగింది.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

26 క్వింటాళ్ల స్వాధీనం.. కేసు నమోదు

చందుర్తి ఆగస్టు 28 : ప్రభాతవార్త



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ శుక్రవారం పట్టుకున్నారు. చందుర్తి ఎస్సై రమేష్ కథనం ప్రకారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం వాహన తనిఖీల్లో భాగంగా 56 సంచుల్లో అక్రమంగా తర లిస్తున్న 26 క్వింటాళ్ల పీడీఎస్ బి య్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.బియ్యాన్ని రేషన్ కార్డుదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తున్న రుద్రంగి గ్రామానికి చెందిన సుల్తాన్ సురేష్ ను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. బియ్యంతో పాటు టీజీ 23 టీ 0172 నంబర్ గల ట్రాలీ ఆటో లేలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ అక్రమంగా పిడిఎస్ బి య్యాన్ని కొనుగోలు చేసి విక్రయిస్తే చట్టవరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎస్‌జిఎఫ్ క్రీడల కార్యదర్శుల ఎంపిక

గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త

స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) క్రీడల నిర్వహణకు సంబంధించి జోనల్, మండల కార్యదర్శుల నియామకం జరిగినట్లు మండల విద్యాధికారి ఎ సుజాత తెలిపారు. గూడూరు బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో క్రీడా కార్యదర్శుల ఎంపిక చేపట్టినట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులందరి ఏకాభిప్రాయం మేరకు జోనల్ క్రీడా కార్యదర్శిగా(మూడు మండలాల స్థాయి) స్థానిక గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల పిడి గలిగి లక్ష్మి, మండల క్రీడా కార్యదర్శిగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పిడి బి పుష్పనీలలను ఎంపిక చేసినట్లు తెలిపారు.

మాజీ ఎంపిటిసికి పితృ వియోగం

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మద్దెల ఓదెలు తండ్రి మద్దెల నర్సయ్య శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మద్దెల నర్సయ్య సింగరేణి లో పనిచేసి రిటైర్డ్ అయ్యారు. గ్రామంలో ఆయనకు పెద్దమనిషిగా పేరు ఉంది. ఆయన మృతి పట్ల స్థానిక సర్పంచ్ వల్లె ప్రతిమపివీరావు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్, వార్డ్ సభ్యులు పబ్బ ప్రవంతి - వెంకటేష్, జక్కుల పద్మ చందన్ కుమార్, కెక్కర్ల ఉష అశోక్, కండే లక్షి ్మ గట్టయ్య, కండే సాహితీ పోశం, కలవేన రవి, స్థానిక నాయకులు సందవేన కుమార్, పబ్బ మొగిలి, బోగే సతీష్, ముడుసు నర్సయ్య, గడ్డం సది, కొవ్వూరు సురేష్, మన్నాల రాహుల్ సంతాపం వెళ్లబుచ్చారు.

ఓడేడులో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, అధికారులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా సోదరభావం, ఆత్మీయతతో రక్షాబంధన్ పండుగను జరుపుకున్నారు. గ్రామంలో ఐక్యత, పరస్పర సహకారం, సోదరభావం మరింత పెంపొందాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, సిబ్బంది, పాలకవర్గం గ్రామస్తులున్నారు.



నేరాలు-దారుణాలు

కరీంనగర్‌లో భారీగా మత్తు పదార్థాలు స్వాధీనం

9 మంది యువకులు అరెస్ట్ , మెడికల్ షాప్ నిర్వాహకుడిపై కేసు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



నగరంలో అక్రమంగా మత్తు పదార్థాలను విక్రయిస్తున్న తొమ్మిది మంది యువకుల ముఠాను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.6.50 లక్షల విలువైన హాష్ ఆయిల్, గంజాయి, డ్రగ్ ట్యాబ్లెట్లతో పాటు ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ అలం , రూరల్ ఏసీపీ ఏ. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, ఎస్ఐ లక్ష్మారెడ్డి, సిబ్బంది విశ్వసనీయ సమాచారంతో బొమ్మకల్‌లోని నేచర్ క్యూర్ హాస్పిటల్ సమీపంలో దాడి చేశారు. అనుమానాస్పదంగా సంచులతో గుమిగూడి ఉన్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని విచారించారు.అరెస్టయిన వారిని మొర్రి ఆకాశ్, పుట్టపాక విష్ణు సాయి, ఖైనవేని నితీష్, కోసిని బాలచంద్ర, గుండు మనోహర్, విస్నుమల్లి విశాల్, గుండు కృష్ణగిరి, సిరిసిల్ల ప్రభాస్, మాకుల శివప్రసాద్‌లుగా గుర్తించారు. వీరు కరీంనగర్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల ప్రాంతాలకు చెందిన 20 నుంచి 25 ఏళ్ల వయస్సు గల యువకులు. వీరిలో బీటెక్, డిగ్రీ, హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు కూడా ఉన్నారు.రైలు మార్గంలో అక్రమ రవాణానిందితులు అల్లూరి సీతారామరాజు జిల్లా సరిహద్దు కొండ ప్రాంతాల నుంచి తక్కువ ధరకు హాష్ ఆయిల్, గంజాయి కొనుగోలు చేసి రైలు మార్గంలో కరీంనగర్‌కు తరలించేవారని పోలీసులు తెలిపారు. అధిక లాభాల కోసం దాదాపు రూ.7 లక్షలు సమకూర్చుకుని ఈ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నారు.

సిరంజీల ద్వారా డ్రగ్స్ వినియోగం

డీమార్ట్ సమీపంలోని ఒక మెడికల్ షాప్ నుంచి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఖిటపాల్50ఖి ట్యాబ్లెట్లను కొనుగోలు చేసి, జ్యోతినగర్‌లోని ఒక గదిలో నీటిలో నానబెట్టి సిరంజీల ద్వారా విక్రయిస్తూ వినియోగిస్తున్నట్లు తేలింది. అలాగే హాష్ ఆయిల్‌ను ప్రత్యేక పరికరాల ద్వారా పొగ రూపంలో తీసుకుంటున్నట్లు విచారణలో వెల్లడైంది.

స్వాధీనం చేసుకున్న సొత్తు:

500 గ్రాములు/మిల్లీలీటర్ల హాష్ ఆయిల్
500 గ్రాముల గంజాయి
60 డ్రగ్ ట్యాబ్లెట్లు, 14 సిరంజీలు
హాష్ ఆయిల్ వినియోగ పరికరాలు
8 మొబైల్ ఫోన్లు

మెడికల్ షాప్‌పై కేసు నమోదు

ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మిన సదరు మెడికల్ షాప్‌పై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న పదార్థాలను పంచుల సమక్షంలో వీడియో తీసి, ఎఫ్ ఎస్ ఎల్ పరీక్షలకు పంపించారు. నిందితులపై ఎన్ డి పి ఎల్ డ్రగ్స్ చట్టాల కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని సీపీ సూచించారు. చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ పోలీసుల బృందాన్ని సీపీ గౌష్ అలాం, ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు

పురుగుల మందు సేవించి యువకుడు మృతి

చందుర్తి ఆగస్టు 28: ప్రభాతవార్త:

మద్యం మత్తులో యువకుడు పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చందుర్తి మండలం రామారావు పల్లి గ్రామంలో జరిగింది. చందుర్తి ఎస్సై రమేష్ కథనం ప్రకారం మండలంలోని రామారావుపల్లి గ్రామానికి చెందిన సింగారపు తిరుపతి, (44) అనే వ్యక్తి ఈ నెల నెల 27న ఉదయం తన వరి పొలంలో అపస్మారక స్థితిలో ఉన్న అతను అధికంగా మద్యం సేవించడం తో పాటు పురుగుల మందు తాగినట్లు పేర్కొన్నారు. స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు తెలిపారు.మృతుడు గతంలో అధికంగా మద్యం సేవించేవాడని, కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని తల్లి సింగారపు ఎల్లవ్వ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

హత్యాయత్నం కేసులో రౌడీషీటర్ అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని మనీబార్ రెస్టారెంట్‌లో ఈ నెల 27న రాత్రి 9.30 గంటల సమయంలో క్యాషియర్‌పై దాడి చేసి హత్యకు ప్రయత్నించిన కేసులో బింగి అలియాస్ బంగి నగేష్ ను కోరుట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్యామ్ రాజ్ మాట్లాడుతూ బార్‌లో బీర్ ఇవ్వాలని క్యాషియర్‌ను దుర్భాషలాడిన నిందితుడు, అతను ప్రశ్నించడంతో తన చేతికి ఉన్న స్టీల్ కడియంతో ముఖంపై దాడి చేసి గాయపరిచాడు. అనంతరం బీర్ బాటిల్‌తో తలపై కొట్టేందుకు ప్రయత్నించగా బాధితుడు తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డాడు. ఘటనను ప్రత్యక్ష సాక్షులు గమనించారు. బాధితుని ఫిర్యాదు మేరకు హత్య యత్నం సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడిని అరెస్ట్ చేశామని, నిందితుడి వద్ద నుండి దాడికి ఉపయోగించిన స్టీల్ కడియాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయస్థానంలో హాజరుపరిచారు. నిందితుడిపై గతంలో పలు క్రిమినల్ కేసులు ఉండటంతో కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ కూడా కొనసాగుతోంది.పోలీసుల హెచ్చరిరౌడీషీటర్లు, నేరస్తులు, ప్రజలను బెదిరిస్తూ అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఇకపై చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, బెదిరింపులకు పాల్పడటం, గొడవలు సృష్టించడం, అక్రమంగా మద్యం, ఇతర వస్తువులు తీసుకోవడం వంటి చర్యలను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల పోలీసులు హెచ్చరిస్తున్నారు. రౌడీషీటర్లు ఎవరైనా నేరాలకు పాల్పడితే వారిపై వెంటనే కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపి జైలుకు తరలించడం జరుగుతుందన్నారు. రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఏర్పాటు చేశామన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఆలయంలో గరుడ సేవ

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గరుడసేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని గరుడ వాహనంపై పురవీధుల గుండా భక్తుల దర్శనార్థం ఊరేగించగా



మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ గరుడ సేవకు కాంకర్య దాతలుగా మచ్చ బుచ్చిబాబు కవిత లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ యతిరాజం నరసయ్య, మాజీ ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ, ఆలయ ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నూలు పౌర్ణమి వేళ.. మగ్గంపై తెలుగు వర్ణమాల

– సిరిసిల్ల నేతన్న నల్ల జగదీష్ అపురూప సృష్టి

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త:

నేతన్నల పవిత్ర పర్వదినమైన నూలుపౌర్ణమి (శ్రావణపౌర్ణమి) సందర్భంగా సిరిసిల్ల చేనేత కళాకారుడు నల్ల జగదీష్ తన అద్భుత సృజనాత్మకతను చాటుకున్నారు.వడుగు,పేకల కలయికలో తెలుగు భాషా సౌరభాన్ని మేళవిస్తూ..మగ్గంపై తెలుగు వర్ణమాల చీరను అద్భుతంగా తీర్చిదిద్దారు.

అక్షర రూపం.. చేనేత వైభవం...

శ్వేతవర్ణపు పట్టువస్త్రం నడుమ "అ" నుంచి "ఱ" వరకు గల అక్షరాలను వరుస క్రమంలో పొందుపరిచి, ఇరువైపులా ఎరుపు రంగు అంచుతో సంప్రదాయ జరీఅంచులను మేళవించి నేసిన ఈచీర చూపరులను కట్టిపడేస్తోంది.నూలుపోగులను దారంతో జోడించి, ఒక్కో అక్షరాన్ని అత్యంత సూక్ష్మంగా, స్పష్టంగా మగ్గంపై నేయడం జగదీష్ ప్రతిభకు నిదర్శనం.



మాతృభాషపై మమకారంతో..

నూలుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మన చేనేత కళా వైభవాన్ని, అమ్మభాష తీపిని ప్రపంచానికి చాటిచెప్పాలనే సంకల్పంతో ఈ ప్రయోగం చేపట్టినట్లు జగదీష్ తెలిపారు. ఎంతో శ్రమకోర్చి, గణితంలాంటి సూక్ష్మ కొలతలతో ఈ వర్ణమాల చీరను పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.సిరిసిల్ల నేతన్నల ప్రతిభకు అద్దంపట్టే ఈ అపురూప చీరను చూసిన పలువురు చేనేత ప్రముఖులు, భాషాభిమానులు నల్ల జగదీష్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా రు. చేనేత వృత్తికి కొత్త వన్నె తెచ్చేలా ఉన్న ఈ సృష్టి స్థానికంగా విశేష ఆదరణ పొందుతోంది.

చేయూత పెన్షన్లకు చివరి తేదీ ఆగస్టు 31

చొప్పదండి,ప్రభాతవార్త: చేయూత పెన్షన్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో చేయూత సామాజిక భద్రత పెన్షన్ల మంజూరు కు కింది అర్హత పొంది ఉండాలని తెలిపారు. వితంతువులు 18 సంవత్సరాల పైబడినవారు, ఒంటరి మహిళలు వివాహితులు 18 సంవత్సరాల పైబడిన వారు,భర్తతో విడిపోయి, వదిలివేయబడి 1 సంవత్సరం పైబడిన వారు, అవివాహితులు 35 సంవత్సరాల పైబడిన వారు, దివ్యాంగుల పింఛన్లకు వయస్సుతో సంబంధం లేకుండా సదరం 40 శాతం, వినికిడి లోపం గల వారికి 51శాతం, రక్త సంబంధిత దివ్యాంగులు సికిల్ సెల్, తల సేమియా, హిమోఫిలియా, చేనేత పింఛన్లకు 50 సంవత్సరాల పైబడిన వారు చేనేత జౌళి శాఖ ధ్రువీకరణ పత్రం, కల్లుగీత పింఛన్లకు 50 సంవత్సరాల భయపడిన వారు గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యత్వం, ఎక్స్రేజ్ శాఖ ధ్రువీకరణ, ఫైలేరియా బాధితులు గ్రేడ్ 2, 3 ఫైలేరియా వ్యాధిగ్రస్తులు గ్రామాలలో అయితే కార్యదర్శులకు, మున్సిపల్ పట్టణంలో వార్డు అధికారులకు దరఖాస్తు ఈనెల 31లోగా చేసుకోవాలని కమిషనర్ కోరారు.

వికలాంగుల ఆవిర్భావ దినోత్సవం



రామడుగు, ప్రభాతవార్త : మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్ ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎమ్మార్పి స్ ఇంచార్జి తడగొండ శంకర్ మాట్లాడుతూ వికలాంగుల పింఛను.. 4000 నుండి 6000 వరకు పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షులు కనకాల జనార్దన్.. బోయిని రవీందర్ కాడే కనుకయ్య.రేణుకుంట అశోక్,మధు దళిత సంఘ నాయకులు విరయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలోని కోరుట్ల, కోరుట్ల మండలం, కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలాల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు, తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. ఈ సందర్భంగా రాఖీలు కట్టుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష అంటూ తినిపించుకున్నారు.

పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వం

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ వేడుకలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్ తదితరులున్నారు.

నేడు ఎమ్మెల్యే కవ్వంపల్లి రాక

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్,స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం విచ్చేయనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి తెలిపారు.ముస్కానిపేట గ్రామంలో మహిళ సమైక్య భవనం,అంగన్వాడీ భవనం,వల్లంపట్లలో మహిళా సమాఖ్య భవనం,మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ,నూతన అంగన్వాడీ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్, వైస్ చైర్మన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ వైస్ చైర్మన్,డైరెక్టర్లు, సర్పంచ్ లు, లు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా, మండల, గ్రామ నాయకులు, మహిళ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వలా జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి చెల్లెలిగా రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఆనందంగా జరుపుకున్నారు.అంతకుముందు శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో అడువాల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సంతోషం నెలకొనాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు రాఖీ కట్టిన మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:





రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నివాసంలో ఆత్మీయ వాతావరణంలో రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వలా జ్యోతి లక్ష్మణ్ ఎమ్మెల్యే ని సోదర భావంతో కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో సోదరభావం, మానవతా విలువలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రతినిధిగా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే గారు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.రక్షాబంధన్ సందర్భంగా ఎమ్మెల్యే గారికి రాఖీ కట్టి, ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, అవకాశం కలగాలని జ్యోతి ఆకాంక్షించారు.ఎమ్మెల్యే గారు కూడా జ్యోతికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అన్నాచెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే ఆత్మీయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ బంధాలను గౌరవించడం, సమాజంలో పరస్పర సహకారం మరియు సోదరభావాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో ఆత్మీయత, ఆనందం వెల్లివిరిసింది.

మత సామరాస్యానికి ప్రతీక రాఖీ పండుగ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మతసామరస్యానికి ప్రతీక ఈ రాఖీ పండుగ అని చెప్పవచ్చు, జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఏం డి సమియోద్దీన్ కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో మాజీ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించి, నేడు పి ఐ సి మెంబర్గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కాగా రాఖీ పౌర్ణమి సందర్భంగా జగిత్యాలలోని అశోక్ నగర్ కు చెందిన ఎం స్వరూప జి శ్యామలాలు గత 20 సంవత్సరాలుగా ఎండి సమియోద్దీన్ కు రాఖీ కడుతూ మత సామరస్య నికి ప్రతికగా నిలుస్తున్నారు.



శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనం

- మంత్రికి లడ్డూ ప్రసాదం అందజేత

బంగారు దీపక్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని బంగారు దీపక్ కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది.అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అట్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్ర



లడ్డూ ప్రసాదాన్ని మంత్రివర్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులతో ఆత్మీయంగా మాట్లాడి, రాష్ట్రంలోని ఎస్సీ సంక్షేమం మరియు అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించడం జరిగింది.శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నాను.

నిరాశ్రయులపాలిట రక్షగా నిలవాలి

డీడబ్ల్యూఓ మార్త సరస్వతి

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :



సమాజంలోని నిరాశ్రయులు అనాధల పాలిట రక్షగా నిలబడాలని జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి అన్నారు అన్నారు. ప్రభుత్వ వయోవృద్ధుల, వికలాంగుల వసతి గృహం, శిశు గృహాలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై, వసతి గృహంలోని వయోవృద్ధులు, వికలాంగులు, శిశు గృహాలోని చిన్నారులతో కలిసి రాఖీ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులు, వికలాంగులు, అనాధలైన చిన్నారులతో ఆత్మీయంగా మమేకమై వారి యోగక్షేమాలను ఆడిగి తెలుసుకున్నారు. వారికి రాఖీలు కట్టి, రాఖీ పండుగ విశిష్టతను వివరించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, పరస్పర రక్షణకు ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటామని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మీయత, భద్రత, సంతోషం, కుటుంబ భావనను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ వాత్సల్య సిబ్బంది ప్రొటెక్షన్ ఆఫీసర్ పూదరి శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సుందరగిరి సాయికిరణ్ గౌడ్, శిశు గృహ ఏఎన్ఎం మెట్టు రమాదేవి, కౌన్సిలర్ కీర్తి కీర్త, శిశు గృహాలోని ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ సన్మానం

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:



వ్యక్తిగత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కరీంనగర్ కు వచ్చిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చలపతి రావును, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గడ్డం లక్ష్మణ్, సి హెచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. సీనియర్ న్యాయవాది కుసుంబా కృష్ణారావుతోపాటు బ్రాహ్మణ సంఘం నేతలు ఆయనను శాలువ,బొకే లతో సన్మానించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చలపతి రావు మాట్లాడుతూ కోర్టులలో బార్ అండ్ బెంచ్ మంచిగా ఉంటేనే కేసులు త్వరిత గతిన పరిష్కారం అవుతాయన్నారు. కక్షిదారులకు త్వరగా న్యాయం జరుగుతుందన్నారు. సమాజం లో న్యాయవాదికి మంచి గుర్తింపు ఉన్నదన్నారు. మొదటి సారి కరీంనగర్ జిల్లా కు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రోటోకాల్ న్యాయమూర్తి చిరాగ్ మెహతా, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పెంచాల ప్రభాకర్ రావు, తుమ్మనపెల్లి లక్ష్మణ్ రావు, విక్రమ్ రెడ్డి, పెంచాల లక్ష్మన్ రావు, గంజి స్వరాజ్ బాబు, సత్యనారాయణ,తదితరులు ఆయనను కలిశారు.

గిరిజన సంక్షేమ గురుకులంలో ఉద్యోగాలకై దరఖాస్తులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పరిధిలోని ఒడ్డెలింగపూర్ గిరిజన సంక్షేమ మినీ గురుకులంలో 2026...27 విద్యా సంవత్సరానికి అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయడానికి నైట్ వాచ్ ఉమెన్, ఆయా పోస్టులకు అర్హులైన గిరిజన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రీజినల్ కోఆర్డినేటర్ డి.ఎస్. వెంకన్న తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగిన ఎస్టీ మహిళలు ఈ పోస్టులకు అర్హులని, మినీ గురుకులం ఉన్న గ్రామానికి లేదా సదరు మండలానికి చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు,రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఒడ్డెలింగపూర్ మినీ గురుకులం ప్రధానోపాధ్యాయురాలికి నేరుగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

కూలి పనుల, కేటరింగ్ బాయ్ నుండి కార్పొరేట్ ట్రైనర్, సైకాలజిస్టు...డాక్టరేట్ వరకు..

– కుస్తాపూర్ యువకుడి అసాధారణ ప్రస్థానం
– గ్రామీణ విద్యార్థులకు,యువకులకు స్ఫూర్తిగా అడ్డిగ శ్రీనివాస్

మల్లాపూర్ ప్రభాతవార్త:

పేదరికం అడ్డంకి కాదు..కష్టపడాలనే తపన ఉంటే విజయమే చిరునామా అవుతుందని నిరూపించిన వ్యక్తి మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ మనోవిజ్ఞాన నిపుణుడు డా. అడ్డిగ శ్రీనివాస్. చిన్ననాటి నుంచి అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ విద్యను కొనసాగించిన ఆయన, నేడు దేశ విదేశాల్లో లక్షల మందికి శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదిగి,కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకోవడం విశేషం.గ్రామీణ యువతలో ఔత్సాహిక ప్రవర్తన, స్వయం ఉపాధి అవకాశాలపై చేసిన పరిశోధనకు గుర్తింపుగా ఈ అత్యున్నత విద్యా గౌరవం ఆయనను వరించింది.కుస్తాపూర్ గ్రామం నుంచి ప్రారంభమైన ఆయన ప్రయాణం నేడు అంతర్జాతీయ వేదికల వరకు చేరడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది .



కూలి పని చేస్తూనే చదువు..

కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో చదువు మధ్యలో ఆగిపోకుండా ఉండేందుకు శ్రీనివాస్ ఎన్నో కష్టాలు పడ్డారు. కరీంనగర్‌లో ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో రోజువారీ కూలి పనులు,క్యాటరింగ్,సిమెంట్ పనులు చేస్తూ చదువును కొనసాగించారు. అవసరమైన ఖర్చుల కోసం విందు వడ్డన పనులకు సైతం వెళ్లేవారు.పగలు శ్రమ, రాత్రి చదువు..ఇలా సాగిన జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా లక్ష్యాన్ని మాత్రం వదల్లేదు.ఆ కష్టాల ఫలితంగా ఇంటర్మీడియట్‌లో కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆ తర్వాత సర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఉన్నత విద్య వైపు అడుగులు వేశారు.

ప్రభుత్వ పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ గౌరవం వరకు..

కుస్తాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొదలైన విద్యా ప్రస్థానం, మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కరీంనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ద్వారా కొనసాగింది. అనంతరం



కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి వాణిజ్యశాస్త్రం,మనోవిజ్ఞానశాస్త్రంలో స్నాతకోత్తర పట్టాలు సాధించారు.



స్నాతకోత్తర విద్యలో విశ్వవిద్యాలయ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని అందుకున్నారు.అనంతరం పరిశోధన రంగంలో ప్రవేశించి గ్రామీణ యువతపై విశిష్ట అధ్యయనం చేసి డాక్టరేట్‌ను పొందారు.ప్రముఖ విద్యాసంస్థల్లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, అలాగే కార్పొరేట్ సంస్థల్లోని ఉద్యోగులకు జీవన నైపుణ్యాలు, ఉద్యోగ నైపుణ్యాలపై రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 8 లక్షల మందికి పైగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు.హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒత్తిడిని ఎలా తట్టుకోవాలి, నాయకత్వ లక్షణాలను ఎలా పెంపొందించుకోవాలి అనే అంశాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

విదేశాల్లోనూ గుర్తింపు: దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలతో పాటు థాయిలాండ్, మలేషియా వంటి దేశాల్లో కూడా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు. జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో పరిశోధక విద్యార్థులకు, ఉన్నతవిద్య అభ్యసిస్తున్న యువతకు ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నారు.

మెట్‌పల్లి వార్త



జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ లో రిత్విక్‌కు సిల్వర్ మెడల్

మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త:



జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో మెట్‌పల్లికి చెందిన శ్రీరామోజు రిత్విక్ సిల్వర్ మెడల్ సాధించాడు.ఈ సందర్భంగా రిత్విక్ మెట్‌పల్లి డీఎస్పీ ఏ. రాములును మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించిన రిత్విక్‌ను డీఎస్పీ రాములు శాలువాతో సత్కరించి, మెడల్స్ అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మెట్‌పల్లికి,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగల మహేష్, సిల్వర్ జువెలర్స్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమలాచారి,తాడూరి శ్రీనివాస్,ఇల్లెందుల రామానుజం,దోనోజు వెంకటేష్, బెజ్జరపు రాధాకృష్ణ, అకోజి శ్రీధర్, శ్రీరామోజు ప్రవీణ్ తదితరులు పాల్గొని రిత్విక్‌ను అభినందించారు.

మల్లాపూర్ లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.పండుగను పురస్కరించుకుని గ్రామ 14వ వార్డు సభ్యురాలు ఏనుగు లక్ష్మి స్థానిక సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ కు, ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని, గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధుల మధ్య ఉన్న బంధాన్ని చాటుతూ వార్డు సభ్యురాలు సర్పంచ్, ఉప సర్పంచ్ మణికట్టుకు రక్షా సూత్రాన్ని కట్టారు. గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌తో పాటు కలిసి నడుస్తున్న తామంతా ఒకే కుటుంబానికి చెందిన వారిలా భావిస్తున్నామని ఈ సందర్భంగా ఏనుగు లక్ష్మి పేర్కొన్నారు.రాఖీ కట్టిన వార్డు సభ్యురాలికి సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పండుగ కానుకను అందజేశారు. గ్రామ ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా వార్డు సభ్యులందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాఖీ పౌర్ణమి పండుగ వేళ...
భక్తిశ్రద్ధలతో పద్మశాలీల జంధ్యాల ధారణ

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మెట్‌పల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జంధ్యాల ధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పద్మశాలీలు సంఘ భవనంలోని మార్కండేయ ఆలయం నుంచి మార్కండేయ స్వామివారిని సేవా పల్లకిలో శివాలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి పద్మశాలి సంఘ భవనానికి చేరుకుని జంధ్యాలకు పురోహితులు బుక్కమఠం సంతోష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి కులబాంధవులు సంప్రదాయబద్ధంగా జంధ్యాలను ధరించారు.కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ధ్యావనపెల్లి రాజారాం, సంకు ఆనంద్, అన్నం నాగరాజు, బేతు భాస్కర్, ధర్మపురి వేణుగోపాల్, గజం రవి, గుంటుక గౌతమ్, మర్రి భాస్కర్, బొప్పరాతి లక్ష్మణ్, ధావనపెల్లి గణేష్, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూలు పౌర్ణమి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నూలు పౌర్ణమి రాఖీ పర్వదిన వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. నూలు పౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని స్థానిక మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు విద్యాసాగర్ గాయత్రి ధారణ జరిపించారు. కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పద్మశాలి సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

బోయిన్ పల్లి మండలం లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్క చెల్లెలు అన్నదమ్ములకు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు. మండలంలో అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. రాఖీ కట్టిన అనంతరం స్వీట్లను పంచి సంబరాలు జరిపారు. రాఖీ కట్టిన అనంతరం అక్కా చెల్లెళ్లకు అన్నదమ్ములు కట్నాలు పెట్టారు.రాఖీ పండుగతో పల్లెలు ఆడవడుచులతో కళకళలాడాయి.రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలంలో పలు ఆలయాలు



కూడా భక్తులతో కిటకిటలాడాయి.

పోచమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :

మండలంలోని అనంతగిరి పోచమ్మ తల్లిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సతీసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆలయ విశిష్టత, అమ్మవారి పూజా విధానాలను మంత్రికి వివరించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లికి ప్రత్యేకత ఉందన్నారు. గతములో ఉన్న మొక్కులు చెల్లించుకోవడానికే అమ్మవారిని దర్శించుకున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గుడి ఆవరణ చుట్టూ సీసీ, మినీ కళ్యాణ మండపం, అంబేద్కర్ చౌరస్తా నుండి దేవాలయం



వరకు సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కోసం కృషి చేస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంతగిరి, సర్పంచ్ నవీన్ కుమార్, కిషన్ ఒగ్గు రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆగిన పారిశుద్ధ్య చక్రాలు - ఎక్కడి చెత్త అక్కడే

- తెల్లారాక వినిపించని పారిశుద్ధ్య కూత
- వెక్కిరిస్తున్న గంభీరావుపేట మేజర్ పంచాయతీ పాలకవర్గ పనితీరు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పాలకవర్గంలో కొరవడిన సమన్వయం ప్రజలకు శాపంలా మారింది. మండలంలోని పలు పంచాయతీలకు మార్గదర్శకంగా ఉండాల్సిన గంభీరావుపేట మేజర్ పంచాయతీ లో ఎక్కడి చెత్త అక్కడే అన్న చందంగా ఉంది. నిత్యం తిరిగే పారిశుద్ధ్య చక్రాలు ఆగిపోయాయి. ఐదు రోజులుగా మండల కేంద్రంలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకపోయి కంపు కొడుతుంది. తెల్లారాక ఇంట్లోని చెత్త తీసుకెళ్లడానికి వచ్చే పారిశుద్ధ్య వాహనాల కూత వినిపించడం లేదు. దీంతో ప్రధాన రహదారి, వార్డులు ఇళ్లలోని చెత్త పేరుకుపోయాయి. పారిశుద్ధ్య వాహనాలకు డీజిల్ పోయించడంలో పంచాయతీ పాలకవర్గం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుంది. దీంతో నిత్యం పారిశుద్ధం తీసుకెళ్లే పారిశుద్ధ్య వాహనాలు పంచాయతీ కార్యాలయం ఎదుట సేద తీరుతున్నాయి. వాహనాలకు డీజిల్ అందించలేని మేజర్ పంచాయతీ పనితీరుపై పలువురు వెక్కిరిస్తున్నారు. పారిశుద్ధ్య తదితర అత్యవసరాలకు నిధులు పోగుచేసి ప్రజల అవసరాలు తీర్చాల్సిన పంచాయితీ సిబ్బంది పారిశుద్ధం నివారించడంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తుంది. పంచాయతీ ద్వారా వివిధ రూపేనా సమకూరే టాక్సీలు తదితర ఆదాయాన్ని పంచాయతీ సిబ్బంది ఆరు నెలలుగా ట్రెజరీలో జమ చేయడం లేదు. పంచాయతీకి జమ అయ్యే ప్రతి రూపాయి ట్రెజరీ లో జమచేసి, అయిన ఖర్చు ట్రెజరీ ద్వారానే డ్రా చేయాలన్న నిబంధన ఇక్కడ కనిపించడం లేదు. పంచాయతీ కి వివిధ రూపేనా వచ్చిన డబ్బులు సిబ్బంది



చేతుల మీదనే ఆడుతున్నట్లు సమాచారం. వసూళ్ల ద్వారా వచ్చిన దాదాపు రూ. 8 లక్షల పైబడి డబ్బు ఆరు నెలలుగా ట్రెజరీలో జమ చేయడం లేదని పాలకవర్గ సభ్యులే ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు వసూళ్లయిన డబ్బు ట్రెజరీలో జమ చేయాలని పట్టుబడుతున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో మెజార్టీ సభ్యులు డబ్బులు ట్రెజరీలో జమ చేయాలని తీర్మానించారు. తీర్మానించిన మొదలు నుండి నిత్యం నడిచే పారిశుద్ధ్య వాహనాలకు డీజిల్ లేక బ్రేకులు పడ్డాయి. పారిశుద్ధ్య సిబ్బంది నిత్యం ఊడ్చిన చెత్తాచెదారం గ్రామంలో ఎక్కడికి అక్కడ పేరుకపోయాయి. ఇది ఇలా ఉండగా పంచాయతీ పాలకవర్గం కొలువుదీరిన మొదలు నుండి పాలకవర్గ సభ్యులలో సమన్వయం లేకుండా పోయింది. పాలనాపరంలో కొందరి పెత్తనానాన్ని పాలకవర్గ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. పాలకవర్గం కొలువుదీరి 9 నెలలు తిరక్క ముందే పంచాయతీ పనితీరు పై విమర్శలు గుప్పిస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శి వివరణ:

పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డిని శుక్రవారం వివరణ కోరగా డీజిల్ పోయకపోవడంతోనే పారిశుద్ధ్య వాహనాలు నిలిచినట్లు తెలిపారు. వివిధ రూపేనా వసూళ్లైన డబ్బులు ట్రెజరీలో జమ చేయనిది వాస్తవమే అన్నారు. వసూళ్లైన డబ్బులు ట్రెజరీలో జమ చేసిన తర్వాతే పంచాయతీకి సంబంధించి ఖర్చులు పెట్టాలని పాలకవర్గ సభ్యులు తీర్మానించినట్లు తెలిపారు. దీంతో పారిశుద్ధ్య వాహనాల కు డిజిల్ డబ్బులు చెల్లించకపోవడంతో వాహనాలు నిలిచినట్లు వివరించారు. ఫీజింగ్ మూలంగా పంచాయతీ ద్వారా వసూలైన డబ్బులు ట్రెజరీలో జమ చేయకుండా అవసరాల నిమిత్తం ఖర్చులు వెళ్ళదీస్తున్నట్లు పేర్కొన్నారు.

సిరిసిల్ల చేనేతలో మరో అద్భుతం

అమెరికా నాపా కోసం సిరిసిల్ల స్పెషల్..108 వెండి పూలతో వెన్నెల చీర

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



చేనేత ఖ్యాతిని ప్రపంచ పటంలో నిలిపిన సిరిసిల్ల నేల మరో సరికొత్త అద్భుతానికి వేదికైంది. వినూత్న వస్త్ర రూప కల్పనతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న చేనేత కళారత్న నల్లా విజయ్‌కుమార్ తన మగ్గంపై మరో అపురూప కళాఖండాన్ని ఆవిష్కరించారు. పూర్ణిమ నాటి చంద్రకాంతి ని చీరపైకి తెస్తూ వెండి వెన్నెల పూల చీరనునేసి ఔరా అనిపించారు. తండ్రి బాటలోనే సరికొత్త ప్రయోగలతో అగ్గిపెట్టెలో ఇమిడే పట్టుచీరను నేసి సిరిసిల్ల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన చేనేత కళాశిల్పి దివంగత నల్లా పరంధాములు వారసత్వాన్ని విజయ్‌కుమార్ కొనసాగిస్తున్నారు. నాలుగు మగ్గాలతో కుటీర పరిశ్రమను ఏర్పాటు చేసుకున్న ఆయనను అమెరికాలోని (నాపా) ప్రతినిధులు సంప్రదించి ఒక విభిన్నమైన చీరను రూపొందించాలని కోరారు. ఆ



ప్రతిపాదనను సవాలుగా స్వీకరించిన విజయ్.. వారం రోజుల పాటు తీవ్రంగా శ్రమించి ఈ వినూత్న చీరను మగ్గంపై తీర్చిదిద్దారు. వెండి వెన్నెల పూల చీర ప్రత్యేకతలు: కొలతలు: పొడవు 5.5 మీటర్లు, వెడల్పు 48 అంగుళాలు. బరువు: కేవలం 800 గ్రాములు. రూపకల్పన: పౌర్ణమి వెన్నెల కాంతిని ప్రతిబింబించేలా రంగును ఎంపిక చేసి, చీర పొడవునా 108 వెండి పూల డిజైన్‌ను అత్యంత సున్నితంగా మలిచారు. రానున్న రోజుల్లో మరిన్ని వినూత్న ప్రయోగాలు చేపట్టి సిరిసిల్ల చేనేత కళా నైపుణ్యాన్ని విశ్వవ్యాప్తం చేయడమే తన ధ్యేయమని నల్లా విజయ్‌కుమార్ వార్తకు వివరించారు. ఈ అద్భుత సృష్టి పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సిరిసిల్ల వార్త

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, తంగళ్ళపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజును తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన చెన్నమనేని ప్రశాంత్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడికి శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల అధ్యక్షుడు మునిగల రాజును శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కు సంగీతం శ్రీనివాస్, మునిగల రాజులు అభినందనలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని భవిష్యత్తులో మంచి పదవులు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, గుగ్గిల భరత్, గోనేపల్లి ఈశ్వర్, దుర్గాని ప్రశాంత్, హరీష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలి

కొమ్మెటరాజు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



అర్హత కలిగిన వృద్ధులకు వృద్ధాప్య పింఛన్ ను మంజూరు చేయాలని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మెట రాజు డిమాండ్ చేశారు. వృద్ధాప్యంలో ఆసరాగా నిలవాల్సిన పింఛన్ కోసం అర్హులైన వృద్ధులుఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. వయసు పైబడిన వృద్ధులకు పింఛన్ ఎంతోకీలకమని, మందులువైద్యం, నిత్యావసరాల కోసంఆధారపడుతున్నారని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ పింఛన్ అందకపోవడంతో అనేక మంది వృద్ధులు ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం నూతన పింఛన్ల మంజూరుకు చర్యలు చేపట్టి, అర్హులైన వృద్ధులకు వృద్ధాప్య ఫించన్ ను వెంటనే మంజూరు చేయాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ పింఛన్ లబ్ధిదారులుగా ఎంపికచేసి మిగతా ఫించన్ ల మాదిరి ఇవ్వాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వృద్ధులకు సామాజిక భద్రతకల్పించాలని, పింఛన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి వృద్ధుడికి పింఛన్ అందేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి, వృద్ధాప్యంలో వారికి ఆర్థిక భరోసా కల్పించాలని అన్నారు.

మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లింల ర్యాలీ



ఇల్లంతకుంట, ప్రభాతవార్త : ముస్లింల పవిత్ర పండుగ మిలాద్ ఉన్ నబి సందర్భంగా మండల కేంద్రంలో ముస్లింలు శుక్రవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. మజీద్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రవక్త బోధనలు, సేవా స్ఫూర్తిని స్మరించుకున్నారు. ర్యాలీలో యువకులు, పెద్దలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ర్యాలీ ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా మండల కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి శివారులోని 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఖియంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ఖి స్థలాన్ని నిర్మాణ పనులను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ విద్యా ప్రాజెక్టును జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేద,మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు వసతి,పౌష్టికాహారం,క్రీడలు,నైపుణ్యాభివృద్ధి వంటి సమగ్ర సదుపాయాలను ఒకే ప్రాంగణంలో అందించడమే ఈ ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ముఖ్య ఉద్దేశమని వివరించారు.ఈ క్యాంపస్ ద్వారా సుమారు 2,500 మంది విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు ఆధునిక విద్యా బోధన అందుబాటులోకి రానుంది. అంతేకాకుండా విద్యార్థులకు నాణ్యమైన హాస్టల్ వసతి,ప్రయోగశాలలు,లైబ్రరీ,కంప్యూటర్ సదుపాయాలతో పాటు క్రీడలు,సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సాహం అందిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ప్రభుత్వం



ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు సమాన విద్యా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ఈ పనుల పరిశీలన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య, ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, సర్పంచులు బొలిశెట్టి గంగారెడ్డి,కట్ట రాజేందర్, మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి,పెండెం రాములు,మాజీ సర్పంచులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,గంగారం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూమారెడ్డి, మొరపల్లి రైతు సంఘ అధ్యక్షుడు బేతి లింగారెడ్డి,నాయకులు మల్లేశం గౌడ్,సురేష్,సదానందం,సతీష్, గంగారెడ్డి,మహేష్,మనోజ్,దిలీప్,వెంకటేష్, ఎమ్మార్వో హకీమ్,ఏఈలు శశి,ధనుంజయ్ తాటిపల్లి,చల్గల్,మోరపల్లి గ్రామాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చెల్గల్ గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన ముద్ద వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు.పూజా కార్యక్రమాల అనంతరం స్థానిక సోదరీసోదరులతో కలిసి ఆమె రక్షాబంధన్ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ,రక్షాబంధన్ మన భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలు కుటుంబ విలువలకు అద్దం పట్టే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు.రాఖీ పౌర్ణమి మహోత్సవం అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య ప్రేమానురాగాలు,ఆప్యాయతలను మరింత బలపరుస్తుందని,ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరియాలని కోరుకున్నారు.జగిత్యాల జిల్లా ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలందరికీ ఈ సందర్భంగా ఆమె రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు



అయిల్నేని ఆనంద్ రావు,గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్,నాయకులు పడిగేలా గంగారెడ్డి, ఆనంద్ రావు,ఎల్ల రాజన్న,చెట్లపెల్లి సత్యం, ప్రవీణ్ గౌడ్,బాలే చందు,యాళ్ళ మహేష్, బొల్లరపు ముత్యం,నలువాల తిరుపతి,జున్ను వెంకటేష్,కోల వెంకటేష్,ఓగులపు వెంకట రెడ్డి, బందేల రెడ్డి,మగ్గిడి రాజన్న,ఇప్పల గంగాధర్, వీరబత్తిని శ్రీనివాస్,బందేల మల్లయ్య,బందేల అనిల్,శేఖర్,పవన్ కళ్యాణ్,తరాల వెంకటేష్, వంశీ,రాజేందర్,లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామివారి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దంపతులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం అంబారీపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం గిరి ప్రదక్షిణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తన సతీమణితో కలిసి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి పల్లకి సేవలో పాల్గొని గిరి ప్రదక్షిణ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ స్వామివారి పవిత్ర సన్నిధిలో పూజలు నిర్వహించి,గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులు అంబారీపేట గ్రామ ప్రజలతో పాటు జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు.మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఆలయాలను అభివృద్ధి చేసుకోవడం ఇతర మతాలను గౌరవించడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.భక్తుల సౌకర్యార్థం ఆలయ సమగ్ర అభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ మహోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ,స్వామివారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధర్,ఉప సర్పంచ్ గంగాధర్,ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు మల్లేశం,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గడ్డం నారాయణ రెడ్డి,పూర్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు నక్కల రవీందర్ రెడ్డి,నాయకులు సమిండ్ల శ్రీనివాస్, బాల ముకుందం,నోముల శేఖర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ సంచాలకులు రాజి రెడ్డి, నారాయణ,గంగారెడ్డి,వెంకటేష్,చిరంజీవిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



లక్ష్మీపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షణ కార్యక్రమంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ, పవిత్రమైన గిరి ప్రదక్షణ సమయంలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందాన్ని,ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని తెలిపారు.ఆ వేంకటేశ్వరుని దివ్య కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలతో పాటు అందరిపై ఎల్లవేళలా ఉండాలని,ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నల్ల కవిత స్వామి రెడ్డి,శీలం సురేందర్,పోనిశెట్టి మహేష్,పార్టీ నాయకులు సామల రాజశేఖర్, నలువాల లక్ష్మణ్‌లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

సీనియర్ సిటీజెన్స్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 12 మంది నిరుపేద వృద్ధ మహిళలు అసోసియేషన్ ప్రతినిధులకు రాఖీలు కట్టగా వారి కుటుంబాలకు నూతన వస్త్రాలు అసోసియేషన్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పూసాల అశోక్ రావ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం. డి. యాకూబ్, సత్యనారాయణ,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందము, ఎం. డి. ఎక్ బా ల్, సయ్యద్ యూసుఫ్, బి. రాజేశ్వర్, సింగం బాస్కర్,పుప్పాల నర్సింగా రావు,మానాల కిషన్,కుంటాల కిషన,గంగము జలజ,విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంధ్యాల పౌర్ణమి గాయత్రి హోమం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

శ్రావణ జంధ్యాల పౌర్ణమి రాఖీ బంధన్ సందర్భంగాశుక్రవారం జగిత్యాల గాయత్రి జ్ఞాన మందిర్ లో మహా గాయత్రి వరుణ యజ్ఞం నిర్వహించారు.ప్రపంచ శాంతి కొరకు. గాయత్రి జ్ఞాన మందిర్ జగిత్యాలలో ప్రతి పౌర్ణమి, అమావాస్య సందర్భంగా నిర్వహించబడుతున్న గాయత్రి యజ్ఞం మరియు ఈరోజు జంధ్యాల పౌర్ణమి సందర్భంగా గాయత్రీ పరివార్ సభ్యులు భక్తులు జంధ్యాలను మార్చుకొని కొత్త జంధ్యాలను వేసుకోవడం జరిగినది. పరివార్ ప్రతినిధి కొమురవెల్లి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో కనపర్తి నాగభూషణం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో



పాల్గొని విశేష పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాదం గావించారు.ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, మంచి గంగారాం, పోచమ్మల సంపత్ , మండలూజు భాస్కర్, గడ్డమీది గంగాధర్, లంబ తిరుపతి, కనికరం లచ్చన్న, గణపతి నాగభూషణం, చలిగాలి శంకర్ , కొమురవెల్లి లక్ష్మి, గంగ లక్ష్మి, రమ, వడ్లూరి లక్ష్మీనారాయణ భక్తులు పాల్గొన్నారు. విజయవంతం గావించారు.

బార్ అండ్ బెంచ్ సమన్వయంతోనే త్వరితగతిన న్యాయం

-జస్టిస్ చలపతిరావు

-హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చలపతిరావుకు కరీంనగర్ బార్ అసోసియేషన్ ఘన సన్మానం

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త :



బార్ అండ్ బెంచ్ సమన్వయంతోనే త్వరితగతిన న్యాయం జరుగుతుందని జస్టిస్ చలపతిరావు సూచించారు వ్యక్తిగత పర్యటనలో భాగంగా శుక్రవారం కరీంనగర్‌కు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చలపతిరావును స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయ వాది కుసుంబా కృష్ణారావుతో పాటు బ్రాహ్మణ సంఘం నాయకులు న్యాయమూర్తిని శాలువా, పూలబొకేలతో సత్కరించారు.సన్మానం అనంతరం జస్టిస్ చలపతిరావు మాట్లాడుతూ కోర్టులలో బార్ (న్యాయవాదులు), బెంచ్ (న్యాయమూర్తులు) మధ్య మంచి సమన్వయం ఉన్నప్పుడే కేసులు వేగంగా పరిష్కారమవుతాయని, తద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని పేర్కొన్నారు. సమాజంలో న్యాయవాది వృత్తికి అత్యంత గౌరవప్రదమైన గుర్తింపు ఉందని ఆయన తెలిపారు. కరీంనగర్ జిల్లాకు రావడం తనకు ఇదే తొలిసారి అని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ న్యాయమూర్తి చిరాగ్ మెహతా, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పెంచాల ప్రభాకర్ రావు, తుమ్మనపెల్లి లక్ష్మణ్ రావు, విక్రమ్ రెడ్డి, పెంచాల లక్ష్మణ్ రావు, గంజి స్వరాజ్ బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొని న్యాయమూర్తిని కలిశారు.

డ్యూటీలో ఉన్న తమ్ముడికి బస్సులోనే రాఖీ కట్టిన అక్క

తిమ్మాపూర్, ప్రభాత వార్త



రాఖీ పండుగ గొప్పతనాన్ని చాటే అపురూప ఘటన తిమ్మాపూర్ మండలంలో చోటుచేసుకుంది.డ్యూటీలో ఉన్న తమ్ముడికి అక్క బస్సు లోనే రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటారు.గోదావరిఖని డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న మెండ రాజుకు శుక్రవారం రాఖీ పండుగ సందర్భంగా డ్యూటీ ఉండడంతో ఇంటికి వెళ్లే అవకాశం లేకపోయింది. అయితే తమ్ముడిపై ఉన్న ప్రేమతో రాఖీ కట్టాలని భావించిన ఆయన సోదరి తమ్మనవేణి స్వప్న గోదావరి ఖని నుంచి వస్తున్న బస్సును రేణికుంట వద్ద ఆపి విధుల్లో ఉన్న తమ్ముడికి రాఖీ కట్టారు. అనంతరం అన్నాచెల్లెళ్లు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని ఆప్యా యతను పంచుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసిన ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తూ అన్నాచెల్లెళ్ల ప్రేమానుబంధాన్ని అభినందించారు.

అంగన్వాడీ టీచర్ పోస్టులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 16 అంగన్వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సెప్టెంబర్ 1 నుండి 3వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని సిడిపిఓ సుగుణ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.సైదాపూర్ మండలంలోని గొడిశాల1, గొడిశాల2, సైదాపూర్1, సైదాపూర్2, హుజురాబాద్ మండలంలోని శాలపల్లి అంగన్వాడి టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సెప్టెంబర్ 1న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు.హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కుమ్మరి వాడ, సైదాపూర్ మండలం దుద్దెనపల్లి1, సర్వాయిపేట అంగన్వాడి అభ్యర్థులకు 2న సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. హుజురాబాద్ మండలం గొల్లపల్లి, ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి, వీణవంక మండలం కొత్తపల్లి, జమ్మికుంట మండలం గోవిందాపూర్, నాగంపేట, మొల్లపల్లి, వడ్డెరవాడ అంగన్వాడీ కేంద్రాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వచ్చే నెల మూడో తేదీన సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు వారికి నిర్దేశించిన తేదీల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటలలోగా హుజురాబాద్ కెసి క్యాంపులో గల దమ్మక్కపేట రోడ్డులోని సిడిపిఓ కార్యాలయానికి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావలసిందిగా సూచించారు.

అన్నాచెల్లెల్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ అనురాగానికి ప్రతీక

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



అన్నచెల్లెలు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయ అనురా గానికి ప్రతీక రాఖీ పండుగ వేడుకలు తి మ్మాపూర్ మండల వ్యా ప్తంగా వైభవంగా శుక్ర వారం ప్రేమాను రాగా లతో జరుపుకొన్నారు. సో దరీమణులు తమ ఆత్మీ యబంధం పదిలంగా ఉండి సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ తమ పుట్టింళ్ళకు వెళ్ళి తోబుట్టువులకు రాఖీలు కట్టి స్వీట్లి తినిపించి సంబురాలు చేసుకున్నారు. ఆడబిడ్డలు, బంధువుల రాకతో గ్రామాలు అన్ని సందడి గా కనిపించాయి. పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

మంత్రి పొన్నంకు రాఖీ కట్టిన చిగురుమామిడి సర్పంచ్

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మం డలంలో శుక్రవారం రాఖీ పండుగ వేడుకలు వైభ వంగా జరిగాయి. అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముడి ఆత్మీయ బంధం పది లంగా ఉండాలని కోరు కుంటూ రాఖీలు కట్టి స్వీట్ల తో నోరు తీపి చేసుకున్నారు. రాఖీ వేడుకల్లో భాగంగా బీసీ సంక్షేమం, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ క్యాంపు ఆఫీస్ లో చిగురుమామిడి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివ ప్రసాద్ రాఖీ కట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం స్వీట్లు తినిపించుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్‌కు దేవుడు సంపూర్ణ శక్తిని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సర్పంచ్ భవాని కోరుకున్నారు

గురుకుల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాలకు ఎంపిక

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ (దేవంపల్లి) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు ఆరుగురు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలకు ఎంపికై న్నట్లు శుక్రవారం తెలిపారు. దేవంపల్లి గురుకుల విద్యార్థులు ఎల్. మణిదీప్, ఎం. వినీత్, ఏ. అశోతోష్ (9వ తరగతి), ఏ. మోహిత్, ఎం శ్రీవర్ధన్, ఆర్ గణేష్(10 తరగతి) విద్యార్థులు జిల్లాస్థాయిలో క్రీడాలో బాల్ బ్యాట్మింటన్ క్రీడలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన్నట్లు తెలి పారు. రాష్ట్రస్థాయి ఎంపికైన ఆరుగురు విద్యార్థులు ఈనెల 29, 30 న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొనున్నట్లు తెలిపారు. క్రీడలో రాణిస్తున్న ఆరుగురు విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ మనోహర్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యా యులు ప్రవీణ్, శివప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



అగ్నిమాపక సిబ్బంది సేవలకు గౌరవంగా రాఖీ

కరీంనగర్ హెల్త్, ప్రభాతావార్త:



సమాజాన్ని రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది చూపిస్తున్న దైవిసా హసాలు, నిస్వార్థ సేవ, అంకితభావానికి చిహ్నంగా వారికి రాఖీ కట్టి, మన కృతజ్ఞతను తెలియజేయడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని దారం సుశీల దేవి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ డి.రఘు రామన్ అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణం లోని జిల్లా అగ్నిమాపక కేంద్రంలో తన బాల్య మిత్రురాలు, రిటైర్డ్ టీచర్ కలవతి అగ్నిమాపక సిబ్బందితో కలిసి రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బందికి రాఖీలు కట్టి, మిఠాయి పెట్టెలను పంపిణీ చేశారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి రక్షాబంధన్ జరుపుకోవాలనే ట్రస్ట్ నిర్వాహకుల ఆలోచనను జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుమన్ నాయక్, మేరుగు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయనీ పేర్కొ న్నారు. అన్నాచెల్లెళ్ల పవిత్ర బంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను గంగుల కుటుంబ సభ్యులు ప్రతి ఏటా మాదిరిగానే ఈసారికూడా ఎంతో ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా గంగుల కమలాకర్ సోదరీమణులు గంగుల కమలాకర్ తో పాటు వెంకన్న, సుధాకర్‌లకు రాఖీలు కట్టారు.



ఆర్టీసీ బస్సుల సుఖవంతమైన ప్రయాణం

-రీజనల్ మేనేజర్ బి.రాజు

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త:

భద్రతతో కూడిన సుఖవంతమైన ప్రయాణానికి ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని, తద్వారా సంస్థను ప్రగతిపథం వైపు నడిపించడానికి అవకాశం ఉంటుందని రీజనల్ మేనేజర్ బి.రాజు అన్నారు. రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని ఆపరేషన్స్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎస్.భూపతిరెడ్డితో కలిసి బస్ స్టేషన్ ను పర్యవేక్షించారు. బస్ స్టేషన్ కలియ తిరుగుతూ అన్ని రూట్ లలో బస్సుల అందుబాటును, ప్రయాణికుల రద్దీని పరిశీలించారు. తదనంతరం కరీంనగర్ 1, కరీంనగర్ 2 డిపోలను సందర్శించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం డిపోలోని అన్ని బస్సులను నడిపించాలని బస్ స్టేషన్ లో వుండి ట్రాఫిక్ క్లియరెన్స్ ను పర్యవేక్షించాలని కరీంనగర్ 1 డిపో మేనేజర్ ఐ.విజయమాధురి, కరీంనగర్ 2 డిపో మేనేజర్ ఎం. శ్రీనివాస్ లకు సూచించారు. ప్రయాణీకులను వారివారి గమ్య స్థానాలకు చేరవేయుటలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్, కండక్టర్ లు, ఇతర సిబ్బందికి ప్రత్యేక అభినందనలు, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ సెక్యూరిటీ అధికారి టి.భాస్కర్ రావ్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



కమలాపూర్ లో కన్నుల పండువగా జంజిరాల పున్నమి వేడుక

కమలాపూర్, ప్రభాతవార్త:

రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని పద్మశాలీలకు అత్యంత విశిష్టమైన జంజిరాల పున్నమి వేడుకలను హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో కన్నుల పండువగా నిర్వహించారు.స్థానిక పద్మశాలి సంఘ భవనంలో మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాల వేసి యజ్ఞోప వీతం, గాయత్రీ మంత్రోచ్చారణ, జంజిర ధారణ, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రధాన రహదారి వెంట మగ్గంతో రథయాత్ర నిర్వహించారు. రథయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న పద్మశాలీలు "జై పద్మశాలి" నినాదాలతో హోరెత్తించారు. యువత ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాణసంచా పేలుళ్లు, డీజే సౌండ్ల నడుమ సాగిన రథయాత్ర బస్టాండ్ కూడలి వరకు కొనసాగింది. కులబాంధవులు డ్యాన్సులతో సంబరాలు అంబరాన్నంటేలా జరుపుకున్నారు. పద్మశాలీల సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక జంజిరాల పున్నమి వేడుక అని మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివశంకర్, ప్రధాన కార్యదర్శి పోరండ్ల రమేష్,



పట్టణ అధ్యక్షులు బైరి దశరథం,ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్,యూత్ కమిటీ అధ్యక్షులు ఆడెపు శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి మార్గం చైతన్య,చేనేత సహకార సంఘం అధ్యక్షులు బైరి జనార్ధన్, పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి వెల్ది రాఘవులు,నాయకులు మెండు రమేష్,చేరాల రోహిత్,తుమ్మ శోభన్ బాబు,రాజేష్,చందనాల సాంబయ్య, చేనుమల్ల శ్రీకాంత్,కనుకుంట్ల ఆంజనేయులు,నాసని రాజు పాల్గొన్నారు.

జమ్మికుంట పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

జమ్మికుంట టౌన్,ప్రభాతవార్త;

నాకు నువ్వు రక్ష నీకు నేను రక్ష మనిద్దరికీ దేవుడు రక్ష అంటూ సోదర సోదరీమణుల ప్రేమానురాగానికి, అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలు జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు సంప్రదాయబద్ధంగా,ఉత్సాహభరిత వాతావరణంలో పండుగను జరుపుకున్నారు. సోదరీమణులు తమ సోదరుల నుదుటన తిలకం దిద్ది, హారతి ఇచ్చి వారి క్షేమాన్ని కాంక్షిస్తూ మణికట్టుకు రాఖీలు కట్టారు. అనంతరం సోదరులు సోదరీమణులకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. నగదు, చీరలు, ఇతర విలువైన కానుకలను బహుమతిగా అందించారు. రాఖీ కట్టిన అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో ఇళ్లన్నీ బంధుమిత్రులతో సందడిగా మారాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి పండుగ ప్రాముఖ్యతను చాటారు. మహిళలు, ప్రజాప్రతినిధులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను



పురస్కరించుకుని సోదరుల ఇళ్లకు వెళ్లే మహిళలతో ఆర్టీసీ బస్సులు, మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఈ పండుగ కుటుంబాల మధ్య ప్రేమానురాగాలను, సమాజంలో సోదరభావాన్ని మరింత పెంపొందించింది.

హుజురాబాద్‌లో వైన్ షాపులో చోరీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో అర్ధరాత్రి చోరీ జరిగింది. స్థానిక వరంగల్ రోడ్డులో ఉన్న భద్రకాళి వైన్ షాపులో గుర్తుతెలియని దుండగుడు దొంగతనానికి పాల్పడ్డాడు. అర్ధరాత్రి సమయంలో షాపు షట్టర్ తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగుడు.. గల్లాలోని ఆరు వేల రూపాయల నగదుతో పాటు, పలు విలువైన మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లాడు. ఉదయం చోరీ జరిగినట్లు గుర్తించిన యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. నిందితుడిని పట్టుకునేం దుకు దుకాణంలో, సమీపంలో ఉన్న సీసీ టీవీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు.

బూరుగుపల్లి హనుమాన్ దేవాలయంలో పూజలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్‌పల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో పద్మశాలి కుల బాంధవుల కులసంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి పురస్కరించుకొని పద్మశాలి కులబాంధవులు అందరూ సామూహిక యజ్ఞోపవిత ధారణ తీసుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలిసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమానుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) వేడుకలు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పవిత్రమైన శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని ఉదయం నుంచే ప్రతి ఇంటా పండుగ సందడి నెలకొంది. సోదరీమణులు ఉదయమే పూజా కార్యక్రమాలు ముగించుకుని, తమ తోబుట్టువుల నుదుట తిలకం దిద్ది, చేతికి ఆప్యాయంగా రక్షా సూత్రాలు కట్టారు. వారి ఆయురారోగ్యాలు, ఉన్నతిని కాంక్షిస్తూ హారతులు ఇచ్చి, మిఠాయిలు తినిపించారు. సోదరులు సైతం తమ అక్కాచెల్లెళ్లకు విలువైన కానుకలు అందించి, జీవితాంతం వారికి రక్షగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. పండుగ సందర్భంగా మిఠాయి దుకాణాలు, రాఖీ విక్రయ కేంద్రాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. దూరప్రాంతాల్లో ఉంటున్న సోదరుల వద్దకు వెళ్లేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బస్టాండ్లు, ఆటో స్టాండ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రక్షణ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. సమాజంలో సోదరభావాన్ని, శాంతిని పెంపొందించే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

హుజురాబాద్ ఆర్టీసీ డిఎం రవీంద్రనాథ్ బదిలీ

హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:

హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ కరీంనగర్-2 డిపోకు బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ యాజమాన్యం పలువురు డిఎంలను బదిలీ చేశారు. హైదరాబాద్ ఫలక్‌నమా డిపోలో ఎఫ్ఎం గా పనిచేస్తున్న టి.దయాకర్ కు డిఎం గా పదోన్నతి కల్పిస్తూ హుజురాబాద్ కు బదిలీ చేశారు.

హుజూరాబాద్ వార్త



సర్ లో తప్పుల సవరణకు నోటీసులు జారీ

వీణవంక, ప్రభాత వార్త:



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం కొనసాగుతున్న ముసాయిదా ఓటరు జాబితాలో భాగంగా శుక్రవారం వీణవంక మండలములోని బేతిగల్ గ్రామములో 50 మందికి తప్పుల సవరణకు మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ నోటీసులు జారీ చేశారు.

ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలములోని 26 గ్రామాల్లో రక్షా బంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుక అన్నదమ్ములు, అక్కా చెల్లెల మధ్య ప్రేమానురాగాలకు ప్రతికగా నిలుస్తుంది. సోదరీమణులు ఆత్మీయతను సోదరులకు పంచాలని, సుదూరాల ప్రాంతాల నుండి వచ్చి రాఖీలు కట్టడం దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక గా నిలిచింది.

కమలాపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



సోదర సోదరీమణుల అనురాగానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలు కమలాపూర్ మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. మండలం లోని అన్ని గ్రామాల్లో ప్రజలు సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరిత వాతావరణంలో పండుగను జరుపుకున్నారు.సోదరీమణులు తమ సోదరుల నుదుటన తిలకం దిద్ది, హారతి ఇచ్చి వారి క్షేమాన్ని కాంక్షిస్తూ మణికట్టుకు రాఖీలు కట్టారు. అనంతరం సోదరులు సోదరీమణులకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. నగదు, చీరలు, ఇతర విలువైన కానుకలను బహుమతిగా అందించారు. రాఖీ కట్టిన అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో ఇళ్లన్నీ బంధు మిత్రులతో సందడిగా మారాయి.మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి పండుగ ప్రాముఖ్యతను చాటారు. మహిళలు, ప్రజాప్రతినిధులు స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించి రక్షక భటులైన పోలీసు అధికారులు, సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను పురస్కరించుకుని సోదరుల ఇళ్లకు వెళ్లే మహిళలతో ఆర్టీసీ బస్సులు, మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఈ పండుగ కుటుంబాల మధ్య ప్రేమానురాగాలను, సమాజంలో సోదరభావాన్ని మరింత పెంపొందించింది.

సింగరేణిలో 24 డిమాండ్లకు యాజమాన్యం ఓకే

అలవెన్సులపై ఆదాయపు పన్ను యాజమాన్యానిదే భారం

సహజ మరణానికి రూ.20 లక్షల పరిహారం

మారుపేర్లు, విజిలెన్స్ కేసుల పరిష్కారానికి కమిటీ

దసరాలోపు లాభాల వాటా

149 మంది డిపెండెంట్లకు ఉత్తర్వులు

గోదావరిఖని,ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి సంబంధించి 24 డిమాండ్లపై యాజమాన్యంతో ఒప్పందం కుదిరిందని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తెలిపింది. సమ్మె నోటీసులో పేర్కొన్న 31 డిమాండ్లపై హైదరాబాద్‌లో గురువారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చల్లో 24 అంశాలకు పరిష్కారం లభించిందని ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ వెల్లడించారు. ఈ ఒప్పందం సింగరేణి చరిత్రలోనే మంచి ఒప్పందమని పేర్కొన్నారు.అలవెన్సులపై విధించే ఆదాయపు పన్నును యాజమాన్యమే చెల్లించేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం చెల్లించేందుకు అంగీకరించిందన్నారు. దసరాలోపు లాభాల వాటా చెల్లింపు, బదిలీలకు ఉన్న మూడేళ్ల నిబంధన తొలగింపు, మైనింగ్ సిబ్బందికి ఓవర్‌మెన్ పదోన్నతులు వంటి అంశాలపై కూడా ఒప్పందం కుదిరిందన్నారు.కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నారు. విజిలెన్స్ కేసులను కూడా కమిటీ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నారు. డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలను పరిష్కరించడం, ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించడం, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో మార్పులు చేయడం వంటి అంశాలకు యాజమాన్యం సానుకూలంగా స్పందించింది.పెండింగ్‌లో ఉన్న 149 మంది డిపెండెంట్లకు త్వరలో కార్యాలయ ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఖాళీ పోస్టుల భర్తీ, డిపెండెంట్ ఉద్యోగాల సమస్యల పరిష్కారం, మెకానికల్, ఎలక్ట్రికల్, భూగర్భ గని సిబ్బందికి ఉపరితలంపై సరిపడే ఉద్యోగాల కల్పనకు అంగీకారం లభించిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ వైద్య సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు, పదవీ విరమణ చేసిన కార్మికులకు అంతర్గత రోగులుగా వైద్య సేవలు, విద్యాసంస్థల్లో సీబీఎస్ఈ సిలబస్ అమలుకు సానుకూలత లభించిందన్నారు. ఉద్యోగులు సాయంత్రం కళాశాలల్లో చదువుకునేందుకు అవసరమైన సౌకర్యం కల్పించడంతో పాటు సకాలంలో భద్రతా పరికరాల పంపిణీకి కూడా యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు.గత 13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైనప్పటి నుంచి యాజమాన్యంతో చర్చలు జరిపామని, పరిష్కారం లభించకపోవడంతో జూన్ 8న సమ్మె నోటీసు ఇచ్చామని నాయకులు తెలిపారు. పలుమార్లు చర్చించిన అనంతరం 24 డిమాండ్లపై ఒప్పందం కుదిరిందన్నారు. మిగిలిన డిమాండ్లను కూడా త్వరలో పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని తెలిపారు.

మైదానంలో గంట.. ఆరోగ్యం మీ వెంట

'ఏక్ గంట్ ఖేల్ కే మైదాన్ మే' అంటూ సందేశం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ ఖేల్ ఇండియా సెంటర్‌లో శుక్రవారం వివిధ క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.తొలిరోజు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులు, విద్యార్థులకు వివిధ క్రీడలు, వ్యాయామాలపై అవగాహన కల్పించారు. 'ఏక్ గంట్ ఖేల్ కే మైదాన్ మే' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోజూ కనీసం గంటసేపు మైదానంలో క్రీడలు, వ్యాయామానికి కేటాయించాలని సందేశమిచ్చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఏ. సురేష్, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆరోగ్యంగా ఉండేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అవసరమన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిరోజూ ఒక గంట మైదానంలో గడపాలని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.క్రీడలు కేవలం పోటీలకు మాత్రమే పరిమితం కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగం కావాలని నిర్వాహకులు సూచించారు. మైదానంలో ప్రతిరోజూ కొంత సమయం గడపడం ద్వారా శారీరక చురుకుదనం పెరుగుతుందని, ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చని తెలిపారు.

క్రీడాకారులకు అరటి పండ్ల పంపిణీ

జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అరటిపండ్ల పంపిణీ చేశారు. క్రీడాకారులు ఉత్సాహంగా వివిధ క్రీడా, వ్యాయామ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమీరిశెట్టి తిరుపతి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అంతటి శంకరయ్య, కోచ్ గెల్లు మధుకర్, ఫిజికల్ డైరెక్టర్లు టి. ప్రణయ్, కె. వెంకటేష్, రాకేష్, అజ్జు, ఎల్లరాజు, సాధుల సుగుణాకర్, ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీపీ, ఎంసీపీలో
స్పాట్ అడ్మిషన్లు

-31 నుంచి సెప్టెంబరు 3 వరకు అవకాశం

గోదావరిఖని, ప్రభాత వార్త:

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఎంబీపీ, ఎంసీపీ ప్రథమ సంవత్సరం కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డా. యాట ప్రసాద్ తెలిపారు. ఈ నెల 31 నుంచి సెప్టెంబరు 3 వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కళాశాల కార్యాలయంలో ప్రవేశాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఐసెట్-2026లో అర్హత సాధించిన వారితోపాటు అర్హత సాధించని, పరీక్షకు హాజరుకాని అభ్యర్థులు కూడా స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావచ్చని తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతోపాటు జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని సూచించారు. వివరాలకు 9849300661, 96181 80415, 7097096996 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు
గోషిక స్వామికి ఘన సన్మానం

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మడక గ్రామస్తులు గోషిక స్వామిని శుక్రవారం మండలంలోని మడక గ్రామంలో నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గోషిక స్వామికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్, గిద్దమారి రమేష్, తుడి సంపత్, పేరవేన సతీష్, మ్యాడగోని రాజు, ఎలుకపల్లి దుర్గయ్య, రాజోజుల సత్యం, మ్యాకల లక్ష్మయ్య, లింగయ్య, లక్ష్మయ్య, అసంపల్లి సురేందర్, గూడెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
పెద్ద ప్రజా ఉద్యమం చేపట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు

శాంతినగర్ ఆఫీసులో ఘనంగా విద్యుత్ అమరుల సంస్మరణ దినం



పెద్దపల్లి, ప్రభాతవార్త:విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ప్రజా ఉద్యమం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. 2000 సంవత్సరంలో విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణల చిత్రపటాలకు శుక్రవారం నాడు స్థానిక శాంతినగర్ ఆఫీసులో పూలమాలలు వేసి నివాళులర్పించారు. బషీర్బాగ్ అమరుల స్ఫూర్తితో విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు విధానాల్లో భాగంగా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరించడానికి నిర్ణయించిందని, దానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ప్రజా ఉద్యమం జరిగిందని, అందులో భాగంగా ఆగస్టు 28న చలో అసెంబ్లీ నిర్వహిస్తున్న సందర్భంగా బషీర్బాగ్ లో చంద్రబాబు ప్రభుత్వం కాల్పులు జరిపి విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణలను హత్య చేసిందని అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2025 విద్యుత్ సవరణ చట్టం పేరుతో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకరించి, ఇప్పుడు రైతులకు, గృహ వినియోగదారులకు, బడుగు, బలహీన వర్గాలకు ఇస్తున్న విద్యుత్తు సబ్సిడీని తొలగించడానికి నిర్ణయించిందని, దాన్ని మన రాష్ట్రంలో అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటుందని, అందుకే బషీర్బాగ్ అమరుల స్ఫూర్తితో నేడు విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ప్రజా ఉద్యమం నిర్వహించాల్సిన అవసరం ఉందని, దానికి ప్రజానీకం సన్నద్ధం కావాలని తద్వారా విద్యుత్తు రంగాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించడం ప్రస్తుతం ఉన్న సబ్సిడీలను కాపాడుకోవడం కోసం జరిగే పోరాటంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్ జి, జ్యోతి, సిపెల్లి రవీందర్, రాకేష్, అపర్ణ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ బ్యాడ్మింటన్ విజేతలకు ఎమ్మెల్యే అభినందనలు

గోదావరిఖని ,ప్రభాతవార్త: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన పుల్లెల గాయత్రి గోపీచంద్-త్రిసా జాలీ జోడీకి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై అద్భుత ప్రతిభ కనబరిచి దేశానికి పతకం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్‌తో కలిసి గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల విజయాన్ని అభినందించిన రాజ్ ఠాకూర్.. భవిష్యత్‌లో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న యువతకు ప్రోత్సాహం, అవసరమైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రపంచ స్థాయి పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు రాణించడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు సాధిస్తున్న విజయాలు యువతలో స్ఫూర్తిని నింపడంతోపాటు అంతర్జాతీయ స్థాయిలో భారత క్రీడా ప్రతిభను చాటుతున్నాయని అన్నారు. క్రీడా రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పలువురు ఎమ్మెల్యేలు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీవీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గాయత్రి-త్రిసా జోడీ సాధించిన కాంస్య పతకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. భవిష్యత్ టోర్నమెంట్లలోనూ జోడీ విజయ పరంపర కొనసాగించాలని ఆకాంక్షి ంచారు.



సోదర అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

పెగడపల్లి, ప్రభాతవార్త:

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను మండలవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీలు కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షించారు.సోదరులు తమ సోదరీమణులకు రక్షణగా ఉంటామని హామీ ఇస్తూ ప్రేమానురాగాలతో బహుమతులు అందజేశారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు రాఖీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీంతో గ్రామాల్లోని ఇళ్లు, మార్కెట్లు, రాఖీల దుకాణాలు సందడిగా కనిపించాయి.రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మరింత



పెంపొందిస్తుందని పలువురు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజున సోదరీమణులు సోదరులకు రాఖీ కట్టడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

చెట్లకు 100 రాఖీలు..పండుగ పూట రాఖీలు కట్టిన బ్లేస్సి

ఐ రేంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ , పద్మశ్రీ వనజీవి హరిత అవార్డు గ్రహీత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



రాఖీ పండుగను పురస్కరించుకొని చిన్నారి బ్లేస్సి 100 చెట్లకు రాఖీలు కట్టింది. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన బ్లేస్సి ఏడేళ్లుగా సోదరుని కంటే ముందే చెట్లకు రాఖీలు కడుతూ వస్తుంది.ప్రకృతి ప్రేమను చాటుకుంటూ,ప్రాణవాయువును అందించే చెట్లకు రాఖీలు కట్టి పర్యావరణ సమతుల్యతపై సరికొత్త నిర్వచనం అందిస్తుంది. పపర్యావరణ ప్రేమికుడు



తండ్రి ప్రకృతి ప్రకాష్ అడుగు జాడల్లో నడుస్తూ చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణలో తనదైన ముద్ర వేసుకుంది ఈ క్రమంలో "ఐ రేంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్" సాధించడంతో పాటు "పద్మశ్రీ వనజీవి హరిత అవార్డు" గ్రహీతగా గుర్తింపు పొందింది ప్రస్తుతం బద్దెనపల్లి గురుకులంలో ఏడవ తరగతి చదువుతున్నా బ్లేస్సి ప్రతిఏటా రాఖీ పండుగను పురస్కరించు కుని చెట్లకు రాఖీలు కడుతూ తన పర్యావరణ పరిరక్షణ పై ఉన్న మమకారాన్ని వెలుబుచ్చుతుంది. ఏడేళ్లుగా సొంతంగా కాగితాలతో రాఖీలు తయారు చేస్తూ చెట్లకు కడుతున్న బ్లేస్సి, ఈసారి కూడా రెండు రోజుల పాటు శ్రమించి 100 కాగితపు రాఖీలను సిద్ధం చేసింది. శుక్రవారం తన ఇంటి ఆవరణలో తాను నాటిన చెట్లతో పాటు, హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు ఈ రాఖీలను కట్టింది. ఈ సందర్భంగా బ్లేస్సి మాట్లాడుతూ..నా సొంత సోదరుడి కంటే ముందే చెట్లకే రాఖీలు కడుతున్నాను. రాఖీ పండుగ వేళ ప్రతి ఒక్కరూ చెట్లకు రాఖీలు కట్టి, వాటిని కాపాడుతామని ప్రతిజ్ఞ చేయాలని కోరింది.

భూముల రీ సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినపల్లి మండలం కొత్తపేటలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో భూముల రీ సర్వే పనులు కొనసాగుతుండగా, శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే యంత్రంతో వివరాలు ఎలా తీసుకుంటున్నారో పరిశీలించి.. అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే పై రైతులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. దేశాయి పల్లి గ్రామ పంచాయితీలో ముప్పు పరిహారం కింద డబ్బులు పొందిన కొంతమంది రైతులు ప్రభుత్వ భూములను వదలకుండా



అక్కడే ఉంటున్నారని గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు తెలిపారు. అధికారులు తక్షణమే అక్కడి నుండి ఖాళీ చేసి వెళ్లాలని తెలిపినట్లు పేర్కొన్నారు.పరిశీలనలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ షరీఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేటలో కన్నులపండువగా మార్కండేయ స్వామి శోభాయాత్ర

ప్రభాతవార్త ,కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూలు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరిగాయి. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా, ప్రధాన వీధుల గుండా శ్రీ మార్కండేయ స్వామి వారి భారీ శోభాయాత్ర ఘనంగా జరిగింది. ఉదయాన్నే పద్మశాలి సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రీ మార్కండేయ స్వామి వారి విగ్రహాన్ని ప్రత్యేక పూజలతో అలంకరించి, పల్లకిపై ఉంచి శోభాయాత్రను ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజన బృందాల నడుమ, మహిళల మంగళహారతులతో వీధులు పులకించిపోయాయి. యువకులు, పెద్దలు భక్తి పారవశ్యంతో నృత్యాలు చేశారు. ఖిఓం నమో మార్కండేయాయఖి అనే నామస్మరణతో కోనరావుపేట మార్మోగింది. నూలు పౌర్ణమి పద్మశాలి సమాజానికి అత్యంత విశిష్టమైనది. ఈ రోజున తాము తయారుచేసే పవిత్రమైన నూలు పోగులను స్వామి వారికి సమర్పించి, ఆశీస్సులు తీసుకోవడం, జంజాలు ధరించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ యాత్రలో పద్మశాలి సంఘం నాయకులు, పెద్దలు, పలువురు



ప్రజాప్రతినిధులు పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. యాత్ర అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

చొప్పదండి వార్త



ఘనంగా జంధ్యాల పౌర్ణమి వేడుకలుసామూహిక యజ్ఞోపవీతం

ధారచొప్పదండి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోనీ శ్రీభక్త మార్కండేయ ఆలయం లో శుక్రవారం జంధ్యాల పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం పద్మశాలి వర్గీయులు సామూహికంగా యజ్ఞోపవీతం ధారణ గావించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతన్నలు పాల్గొన్నారు.

మల్యాలలో ఘనంగా సామూహిక జంధ్యాధారణ కార్యక్రమం

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల పట్టణం లోని భక్త మార్కండేయ దేవాలయంలో శుక్రవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా సామూహిక జంధ్యాధారణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు, మల్యాల పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా జంధ్యాధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై, 108 సార్లు గాయత్రి మంత్రాన్ని జపించి నూతన యజ్ఞోపవీతాలను ధరించారు, యజ్ఞోపవీతం భారతీయ సనాతన సంప్రదాయంలో పవిత్రత, నియమ నిష్ఠ, జ్ఞానం మరియు ధర్మబద్ధమైన జీవనానికి ప్రతీకగా భావిస్తారని సంఘం నాయకులు పేర్కొన్నారు, ప్రతి సంవత్సరం నూతన జంధ్యాన్ని ధరించడం ద్వారా సనాతన ధర్మ సంప్రదాయాలను స్మరించుకుంటూ, సత్ప్రవర్తనతో జీవించాలనే సంకల్పాన్ని పునరుద్ధరించుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు, సామూహికంగా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని తెలిపారు,

వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



రామడుగు, ప్రభాతవార్త : రామడుగు మండలం లోని వెలిచాల గ్రామంలో గల స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమంలో రక్షాబంధన్ వేడుకలను ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న అనాథలు, అభాగ్యులు, వృద్ధులతో కలిసి రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఆశ్రమంలో నివసిస్తున్న వారికి కుటుంబ సభ్యుల కొరత తెలియకుండా పండుగలను వారితో కలిసి జరుపుతూ, వారికి ఆనందాన్ని అందించడమే తమ లక్ష్యమని ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, నిర్వాహకులు ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు, అనాథలు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అపురూప అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

- వేములవాడలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు
- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రాఖీ కట్టిన చెల్లి

వేములవాడ, ప్రభాతవార్త:

అన్నాచెల్లెళ్ల అపురూప అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ వేడుకలు వేములవాడలో ఘనంగా జరిగాయి. ప్రతి ఇంటా అక్కాచెల్లెళ్లు అన్నాదమ్ములకు రాఖీలు కట్టి పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థోమతకు తగినట్లు అన్నాదమ్ములు అక్కాచెల్లెళ్లకు బహుమతులు అందజేశారు. రాఖీ పౌర్ణమితో ప్రతి ఇంటా పండగ వాతావరణం నెలకొంది. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఆయన చెల్లి రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. చెల్లి ప్రేమతో రాఖీ కట్టగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆప్యాయంగా ఆశీర్వదించారు. రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ కుటుంబ బంధాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రత్యేకతగా నిలిచింది. ప్రజాజీవితంలో నిరంతరం బిజీగా ఉండే ఎమ్మెల్యేకు రాఖీ సందర్భంగా చెల్లి రాఖీ కట్టిన దృశ్యం పలువురిని ఆకట్టుకుంది. అంతేగాకుండా పట్టణంలో



జరిగిన రాఖీ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ ఉచిత జర్నీ - పురుష ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



ఆర్టీసీ బస్సుల్లో ఒకప్పుడు స్త్రీలకు ప్రత్యేక సీట్లు కేటాయించగా ప్రస్తుతం పురుషులకు ప్రత్యేక సీట్లు కేటాయించవలసిన పరిస్థితి నెలకొంది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణ పథకంతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో డబుల్ కెపాసిటీతో బస్సులు నడుస్తున్నాయి. మహిళలు మహిళలకు మధ్య, పురుషులు మహిళలకు మధ్య పలుమార్లు నిత్యం గొడవలు జరుగుతున్న ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఘటనలు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి సోషల్ మీడియా ముఖంగా చేరుతున్నప్పటికీ వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక బస్సుల్లో పురుష ప్రయాణికుల పరిస్థితి అగమ్య గోచరంగా బియ్యంలో రాళ్ళ లాగా మారింది. ఉచిత ప్రయాణం చేసే వాళ్లు సీట్లల్లో కూర్చుంటే డబ్బులు చెల్లించి ప్రయాణించే పురుషులు మాత్రం నిలబడి ప్రయాణం చేసే పరిస్థితి నెలకొంది. ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు సైతం ఈ ఉచిత ప్రయాణంపై పెదవి విరువడం గమనార్హం. బస్సుల్లో మహిళా ప్రయాణికుల మెజారిటీ దాదాపు 80 శాతం ఉంటున్న సందర్భంగా మహిళలకు ఉచిత ప్రత్యేక బస్సులు నడపాలని లేదా పురుషులకు ప్రత్యేక బస్సులు నడపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నిధుల కోసం ఎమ్మెల్యేకు వినతి

- కాంగ్రెస్ మండల నాయకులు తిరుపతి యాదవ్

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేసినట్లు కాంగ్రెస్ మండల నాయకులు వీరవేని తిరుపతి యాదవ్ తెలిపారు. శుక్రవారం కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన పలువురు నాయకులు తిరుపతి యాదవ్ తో కలిసి వెళ్లి ఎమ్మెల్యే ఆల్ శ్రీనివాసు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో భాగంగా జమ్మి చెట్టు వద్ద కల్వర్టు నిర్మించాలని, వర్షాకాలం అటు వెళ్లే రైతులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నందన్నారు. బోనాల గ్రామానికి వెళ్లే రోడ్డుకు తారు రోడ్డు తో పాటు సిసి రోడ్లు, ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరామన్నారు. సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేపిస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు ఆయన పేర్కొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు చందు, తుమ్మల స్వామి, బోల్గం కమలాకర్, మెరుగు దేవయ్య, మెరుగు రాజయ్య, మెరుగు వెంకటేశం ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా అమిరి శెట్టి భూమిరెడ్డి నియామకం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్‌పల్లి మండలం లోని మల్కాపూర్ గ్రామానికి చెందిన అమిరిశెట్టి భూమిరెడ్డి ని కాంగ్రెస్‌పార్టీ బోయిన్ పల్లి మండల కార్యదర్శిగా నియమిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు మండల అధ్యక్షులు కొమ్మనబోయిన సువిన్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన నియామకం పట్ల పలువురు సామాజిక కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేశారు.

పారిశుధ్యం లోపం..జ్వరాలతో జనం

- పట్టించుకోని కార్యదర్శి
- ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



వర్షపు నీరు, పురుగు నీరు ఇండ్ల మధ్యలో నిలవడంతో దోమలకు నిలయంగా మారి కాలనీవాసులు జ్వరాల బారిన పడుతున్న పట్టించుకునే వారి కరువయ్యారు. నీదిని శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయించాలని పలుమార్లు గ్రామ కార్యదర్శి విన్నవించుకున్నా పెడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని రెండవ వార్డులో పూర్తిగా పారిశుద్ధం లోపించింది. వర్షపు నీరు, మురుగునీరు ఇండ్ల మధ్యలో నిల్వ ఉండడంతో దోమలకు ఆవాసాలుగా ఏర్పడ్డాయి. దీంతో దోమల కాటుతో మంచం పట్టే పరిస్థితి నెలకొందని, ఆ నీటిని తొలగించాలేని పంచాయతీ కార్యదర్శికి విన్నవించుకున్న ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా నిలిచిన నీరును తొలగించి కాలనీలో బ్లీచింగ్ పౌడర్ తో పాటు ఫాగింగ్ చేయాలని కాలనీవాసులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

మల్లాపూర్ లో అక్రమ ఇసుక డంపులు

- ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త :

బోయిన్‌పల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో అక్రమ ఇసుక డంపులను ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్టు పలువురు తెలిపారు.మల్లాపూర్ వాగు వెంబడి నుండి మానువాడ గ్రామం వరకు వ్యవసాయ పొలాల వద్ద అక్రమ ఇసుక డంపులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు వాపోయారు. తక్షణమే ఇసుక డంపులను సీజ్ చేయాలని పలువురు కోరుతున్నారు.

వేములవాడ వార్త

వైభవోపేతంగా యజుర్వేద ఉపాకర్మ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని యజుర్వేద ఉపాకర్మ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. భీమేశ్వరాలయం వద్ద గల గాయత్రి మండపంలో ఆలయ అనువంశిక అర్చకులందరూ ఒకే చోట చేరి శాస్త్రోక్తంగా ప్రాయశ్చిత్త పూజలు, నూతన యజ్ఞోపవిత ధారణ మహోత్సవాన్ని పూర్తి చేశారు. ఆలయం ఆవిర్భవించిన నాటి నుంచి అనువంశిక అర్చకులంతా ఏకతాటిపైకి వచ్చి, సామూహికంగా ఉత్సర్జన ఉపాకర్మ క్రతువులను నిర్వహించుకోవడం ఇక్కడి ఆనవాయితీ. రక్షాబంధన్ పర్వదినంతోపాటు వేదోక్త ఉపాకర్మ మహోత్సవం ఒకే రోజు కలిసి రావడం ఎంతో విశేషమని పండితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు నమిలకొండ రాజేశ్వర శర్మ మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షలతో అనువంశిక అర్చక కుటుంబాలకు సంబంధించిన బ్రాహ్మణ బృందమంతా ఏకమై ఈ పురాతన సంప్రదాయాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నామని,శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు భక్తులందరికీ ఎల్లవేళలా కలగాలని ఆకాంక్షించారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

చందుర్తి ,ప్రభాతవార్త :



చందుర్తి మండలం లో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్క చెల్లెలు అన్నదమ్ములకు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు. మండలంలో అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు.రాఖీ కట్టిన అనంతరం స్వీట్లను పంచి సంబరాలు జరిపారు. రాఖీ కట్టిన అనంతరం అక్కా చెల్లెళ్లకు అన్నదమ్ములు కట్నాలు పెట్టారు.రాఖీ పండుగతో పల్లెలు ఆడపడుచులతో కళకళలాడాయి.రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలంలో ఆలయాలు కూడా భక్తులతో కిటకిటలాడాయి.

గృహప్రవేశ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మాజీ ఎంపీటీసీ. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు చేన్నమనేని రాజేశ్వరరావు గృహప్రవేశ వేడుకల్లో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు దంపతులను మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రుద్రంగి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చిత్రపటాన్ని అందజేసి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వెంట మాజీ ఎంపీటీసీలు అల్లూరి పావని సంతోష్ రెడ్డి. మోతె జల నర్సయ్య స్థానిక నాయకులు ఉన్నారు.

సీఎంఆర్ బియ్యం బకాయిలపై కఠిన చర్యలు

-పవన సుత రైస్ మిల్ రూ.12.28 కోట్ల డిఫాల్ట్
-డిఫాల్ట్ మిల్లర్‌తో పాటు ట్రక్ చిట్టీల్లో సంతకాలు చేసిన
మరో వ్యక్తిపై కేసు నమోదు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని ప్రభాతవార్త :మంథని మండలంలోని పవన సుత రైస్ మిల్ సీఎంఆర్ బియ్యం డిఫాల్ట్‌కు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథనిలోని రావికంటి పవన్ కుమార్ యాజమాన్యంలోని పవన సుత రైస్ మిల్‌కు ఖరీఫ్, రబీ 202122 సీజన్లలో మొత్తం 5,798.080 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించగా, దానికి సమానంగా 3,891.295 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉందని తెలిపారు. అయితే మిల్లర్ ఇప్పటివరకు 1,069.380 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని మాత్రమే ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించారని పేర్కొన్నారు.దీంతో 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి ఉన్నట్లు తెలిపారు. ఇది 4,211.813 మెట్రిక్ టన్నుల సమాన ధాన్యానికి సమానమని, దీని విలువ రూ.9,82,51,492గా ఉందని పేర్కొన్నారు. 25 శాతం పెనాల్టీ రూ.2,45,62,873 కలిపి మొత్తం డిఫాల్ట్ మొత్తం రూ.12,28,14,365గా నిర్ధారించినట్లు తెలిపారు.రబీ 202122కు సంబంధించి పవన సుత రైస్ మిల్లుకు అప్పగించిన ధాన్యాన్ని మంథనిలోని శ్రీలక్ష్మి ఎంఆర్ఎం సూరయ్య పల్లి మిల్లుకు తరలించినట్లు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి పీపీసీల ద్వారా సమర్పించిన ట్రక్ చిట్టీలు, జాయింట్ సంతకాలను అధికారులు పరిశీలించగా, శ్రీలక్ష్మి ఎంఆర్ఎం, సూరయ్యపల్లికి చెందిన భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్ సంతకాలు ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వానికి అప్పగించిన ధాన్యం స్వీకరణ, అంగీకారానికి సంబంధించిన ట్రక్ చిట్టీల్లో నవీన్ కుమార్ సంతకాలు ఉన్న నేపథ్యంలో ఆయన పాత్రపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పవన సుత రైస్ మిల్ యాజమాని రావికంటి పవన్ కుమార్, శ్రీలక్ష్మి ఎంఆర్ఎం భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం విషయంలో డిఫాల్ట్‌కు పాల్పడిన మిల్లర్లపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు, రికవరీ తదితర చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

అన్నదమ్ముల మణికట్లపై అక్కాచెల్లెళ్ల ఆప్యాయతల సిరులు

ముత్తారంలో కన్నుల పండువగా రక్షాబంధన్ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:



అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల పవిత్ర ప్రేమకు, అన్యోన్యతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు ముత్తారం మండలంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పల్లెటూళ్ల నుంచి ప్రతి ఇంటిలోనూ ఎక్కడ చూసినా పండుగ శోభ సంతరించుకుంది. ఇళ్లన్నీ ఆప్యాయ పలకరింపులు, నోరూరించే తీపి వంటకాలు, ఆనందోత్సాహాలతో కళకళలాడాయి. హిందూ సంప్రదాయంలో రాఖీ పండుగకు ప్రత్యేకమైన స్థానం ఉండటంతో, ముత్తారం మండల ప్రజలు ఈ వేడుకను ఎంతో నిబద్ధతతో, సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఉదయమే తలస్నానాలు చేసి, నూతన వస్త్రాలు ధరించి మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా సిద్ధమయ్యారు. తమ సోదరుల దీర్ఘాయువును, క్షేమాన్ని, సర్వతోముఖాభివృద్ధిని కోరుతూ వారి కుడి చేతి మణికట్టుకు ప్రేమతో రాఖీలు కట్టారు. మాకు అన్ని వేళలా అండగా ఉంటామని, రక్షణగా నిలుస్తామని" సోదరులు తమ చెల్లెళ్లకు, అక్కలకు ఈ సందర్భంగా మాటిచ్చారు. రాఖీ కట్టించుకున్న అన్నదమ్ములు తమ తోబుట్టువులకు ఇష్టమైన ప్రత్యేక కానుకలు, బహుమతులు అందజేసి వారి ఆశీస్సులు అందుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కుటుంబ సభ్యులంతా కలిసి ఒకే చోట కూర్చుని భోజనాలు చేస్తూ ఆనందంగా గడిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతి కూడా సహకరించడంతో ముత్తారం మండలంలోని ప్రతి గ్రామంలోనూ పండుగ వాతావరణం పరిమళించింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ కొత్త బట్టలు ధరించి పండుగను ఎంతో ఆనందంగా ఆస్వాదించారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న విడదీయరాని బంధాన్ని మరింత బలపరిచే ఈ రాఖీ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని వెల్లివిరియజేసింది.

లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో వృక్ష బంధన్

చెట్టుకు కట్టిన రాఖీ మన బాధ్యతకు ప్రకృతి మన భవిష్యత్తుకు గుర్తు

క్లబ్ అధ్యక్షురాలు డా,, శరణ్య యాదవ్



రామగిరి ప్రభాతవార్త రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో వృక్ష బంధన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ చెట్లకు రాఖీలు కట్టి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ రాఖీ అంటే కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయతకు గుర్తు మాత్రమే కాదని, మనకు ప్రాణవాయువును అందిస్తూ జీవనానికి ఆధారంగా నిలుస్తున్న ప్రకృతిని రక్షించాలనే బాధ్యతకు కూడా ప్రతీకగా నిలుస్తుందనిఅన్నారు.చెట్లు మన జీవితానికి ఎంతో అవసరమైన ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చెట్లకు రాఖీలు కట్టి, చెట్లు మనకు ప్రాణవాయువును అందిస్తున్నందుకు వాటిని కాపాడుతూ ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి ఉంటామని పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు.చెట్లను కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని, పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని లయన్స్ క్లబ్ సభ్యులు కోరారు.

ఆదివరాహస్వామిని దర్శించుకున్న అచ్చంపేట జడ్జి

రామగిరి ప్రభాతవార్త

కమాన్పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ ఆదివారహ స్వామిని అచ్చంపేట జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ గూళ్ళ స్పందన శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల తో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆదివారహ దేవస్థానం డైరెక్టర్స్ బుస శ్రీనివాస్ గౌడ్ మరియు చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్ ఆలయ అర్చకులు రామానుజం మరియు ఆలయ సిబ్బంది తదితరులు శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు.



మంథని వార్త



మాజీ జడ్పిటిసిని పరామర్శించిన ముత్తారం కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు ఇటీవల అనారోగ్యానికి గురై కరీంనగర్‌లోని వారి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, ముత్తారం కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో ఎఎంసీ డైరెక్టర్ బొల్లినేని బుచ్చం రావు, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం మాజీ సర్పంచ్ తాటిపాముల వకులరాణి శంకర్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, నాయకులు డాక్టర్ కె.వి చారి, ఓరుగంటి రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

చెట్లకు రాఖీ కట్టిన ప్రకృతి ప్రేమికుడు

మంథని ప్రభాతవార్త :



ప్రతిరోజు ఉదయం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న మొక్కలకు నీళ్ల పోసి అవి పెరిగే విధంగా చూసుకుంటూ ప్రకృతిని ప్రేమించే గట్టు కృష్ణమూర్తి రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం పట్టణంలో పలు ప్రాంతాల్లోని చెట్లకు తన ప్రేమను చాటుకున్నారు. ఏక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలను పెట్టి వాటికి నీటిని ప్రతిరోజు పోస్తూ పెంచే విధంగా చూసుకుంటున్న గట్టు కృష్ణమూర్తి మొక్కలపై ఉన్న ప్రేమతో రాఖీ పౌర్ణమి రోజు తాను పెంచుతున్న వివిధ ప్రాంతాల్లో ఉన్న మొక్కలకు చెట్లకు రాఖీ కట్టి చెట్లకు తనకు అనుబంధాన్ని చాటి చెప్పారు. గట్టు కృష్ణమూర్తి ప్రకృతి పైన ఉన్న ప్రేమతో పట్టణంలో ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ అవసరమైన మొక్కలను పూల చెట్లను పెట్టి తన ప్రకృతి ప్రేమను చాటుకుంటున్నారు.

మంత్రికి వివాహ వేడుకల ఆహ్వానం



ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ దంపతుల కుమారుడు జయప్రకాష్ వివాహ వేడుకలకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆహ్వానించారు. హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబును వారు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. తమ కుమారుడి వివాహం సెప్టెంబర్ 4న జరుగనుందని, వేడుకలకు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించాలని మంత్రిని కోరారు.

మంత్రికి రాఖీ కట్టిన మాజీ ఎంపిటిసి గీతారాణి

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు రాఖీ కట్టారు. రక్షా బంధన్ పండగను పురస్కరించుకొని హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబును మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు దొడ్డ గీతారాణి రాఖీ కట్టి, పండగ శుభాకాంక్షలు తెలిపారు.



అక్కాచెల్లెళ్ల ప్రేమానుబంధం.. ఆధ్యాత్మిక శోభ

ఘనంగా రాఖీ, జంధ్యాల పౌర్ణమి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా రక్షాబంధన్ (రాఖీపౌర్ణమి),జంధ్యాల పౌర్ణమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో,ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రం తో పాటు మండలంలోని శ్రీరాములపల్లి, లోత్తునూర్,, వేణుగుమట్ల,మార్కండేయ ఆలయాలు చెందోలి,రాపల్లి పద్మశాలి సంఘ భవనాలలో సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ నూతన జంధ్యాలను ధరించారు. అలాగే అక్కాచెల్లెళ్లు తమ సోదరుల చేతులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోదరుల ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రేమాభిమానాలను పంచుకున్నారు. మండల కేంద్రంలో దుకాణదారులు ఏర్పాటు చేసిన వివిధ రాఖీ విక్రయ కేంద్రాల వద్ద మహిళలతో సందడి నెలకొంది. తమ సోదరుల కోసం వివిధ రకాల అందమైన రాఖీలను మహిళలు ఆసక్తిగా కొనుగోలు చేశారు. రాఖీలతో పాటు స్వీట్లు కూడా కొనుగోలు చేసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. సోదరీమణులు సోదరుల చేతులకు రాఖీలు కట్టగా, సోదరులు తమ సోదరీమణులకు ప్రేమకు గుర్తుగా కానుకలు



అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.సోదరుడు-సోదరి మధ్య ఉన్న అపూర్వమైన ప్రేమానుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగతో పాటు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన జంధ్యాల పౌర్ణమి వేడుకలను మండల వ్యాప్తంగా కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది.

ఘనంగా నూలు పౌర్ణమి వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంతో పాటు బతికేపల్లి గ్రామంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మార్కండేయ ఆలయంలో నూలు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు జంధ్యాలు ధరించారు.పూర్వం వస్త్ర తయారీకి అవసరమైన నూలు రాఖీ పౌర్ణమి రోజున పుట్టిందని పద్మశాలీల నమ్మకమని, అందుకే రాఖీ పౌర్ణమిని నూలు పౌర్ణమిగా భావించి వేడుకలు నిర్వహిస్తారని సంఘం నాయకులు తెలిపారు. నూలు పౌర్ణమి సందర్భంగా రథంపై చేనేత మగ్గాన్ని ఏర్పాటు చేసి వస్త్రం నేస్తూ గ్రామంలోని వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి తిరుపతి, ఉపాధ్యక్షుడు కొమాకుల రమేష్, కార్యదర్శి స్వర్గం సత్యం, కోశాధికారి నల్ల మహేష్, సహాయ కార్యదర్శి పెంట రామకృష్ణ, పెగడపల్లిలో పద్మశాలి



సంఘం అధ్యక్షులు గాజుల నర్సయ్య , ప్రధాన కార్యదర్శి భోగ గంగాధర్ , పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

గుంతల మయంగా అధ్వానంగా మారిన రహదారి

పట్టించుకునే వారే లేరు

అధికారులు ,ప్రజాప్రతినిధులు రహదారి బాగు కు కృషి చేయాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రం నుండి విలాసాగర్ కరీంనగర్ వెళ్ళు రహదారి కొన్ని చోట్ల గుంతల మయంగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నట్లు ప్రయాణికులు వాపోయారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ వర్షం వస్తే చిత్తడే అన్న చందంగా మారుతుందని వర్షాకాలంలో గుంతలు పడ్డా కూడా అధికారులు ప్రజాప్రతినిధులు ఇదే రహదారిపై వెళ్తున్న ఏమాత్రం శ్రద్ధ చూపకుండా నిరక్ష్యంగా వహిస్తున్నారని తక్షణమే రహదారి బాగు కు ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయాలని పలువురు కోరారు.

రహదారులను బాగు చేయాలి

బిజెపి జిల్లా నాయకులు గుడి రవీందర్ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని గుంతల మయంగా మారిన రహదారులను తక్షణమే ప్రభుత్వం బాగు చేయాలని నూతన రహదారుల నిర్మించాలని బిజెపి జిల్లా నాయకులు గుడి రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పలుచోట్ల రహదారులు అధ్వానంగా తయారయ్యాయని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలకు పరిష్కారం చూపాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మై గిఫ్ట్ ఆధ్వర్యంలో ఆత్మీయ రక్షాబంధన్ వేడుకలు

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి ´మై గిఫ్ట్ స్వచ్ఛంద సంస్థలతో సారధి డాక్టర్ పెరిక రాజు ఆధ్వర్యంలో ఆర్మీ క్యాంపస్‌లో రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ జాతీయ కవి, బహుభాషావేత్త, ´మై గిఫ్ట్ రూపశిల్పి డా. పెరుక రాజు దేశ రక్షణలో



నిరంతరం సేవలందిస్తున్న భారతీయ సైనికులకు రాఖీలు కట్టి, మిఠాయిలు అందజేసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్, పరస్పర ప్రేమ, రక్షణ, బాధ్యతలకు ప్రతీకగా నిలిచే భారతీయ సంస్కృతిలోని విశిష్ట పండుగ అని రాజు కొనియాడారు. దేశ సరిహద్దులను కాపాడే జవాన్లకు రాఖీ కట్టడం ద్వారా´దేశాన్ని రక్షించే చేతికి దేశ ప్రజల ఆత్మీయతే రక్ష" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటి చెప్తుందన్నారు.ఇలాంటి పండుగలు సైనికులు, ప్రజల మధ్య ఆత్మీయ బంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు జాతీయ భావాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పండుగలు కేవలం సంప్రదాయాలకు పరిమితం కాకుండా ఐక్యత, ప్రేమ, దేశభక్తిని తరతరాలకు అందించే సాంస్కృతిక వారధులని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగన్, పెరుమాళ్, హిరా, గణేష్, పాండి, అమన్ తదితరులు పాల్గొన్నారు.

కొనరావుపేటలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

ప్రభాత వార్త కోనరావుపేట



కొనరావుపేట మండలం లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదమ్ములకు అక్కా చెల్లెళ్ళు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు. మండలంలో అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. రాఖీ కట్టిన అనంతరం స్వీట్లను పంచి సంబరాలు జరిపారు. రాఖీ కట్టిన అనంతరం అక్కా చెల్లెళ్లకు అన్నదమ్ములు కట్నాలు పెట్టారు.రాఖీ పండుగతో పల్లెలు ఆడపడుచులతో సందడి చేశారు గ్రామాలలో నూలు పౌర్ణమి సందర్భంగా మార్కండేయ దేవుని ఊరేగింపు నిర్వహించారు.

ధర్మపురి వార్త



వైభవంగా యజ్ఞోపవీత ధారణ

ధర్మపురి, ప్రభాతవార్త.



శ్రావణమాసం,పౌర్ణమి పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శుక్రవారం సామూహిక యజ్ఞోపవిత ధారణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.స్థానిక బ్రాహ్మణ సంఘ భవనంలో వేద పండితులు కొరిడె చంద్రశేఖర్ శర్మ, కాసర్ల వంశీ ఆధ్వర్యంలో వేదమంత్రోత్సవాలతో పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు,బ్రాహ్మణులు నూతన యజ్ఞోపవీతాలను ధరించారు.అలాగే క్షేత్రంలోని కొందరి వేద పండితుల గృహాల్లో వేద బ్రాహ్మణులైన దిలీప్ శర్మ, మధురాం శర్మ, పెండ్యాల రాజేష్ శర్మల ఆధ్వర్యంలో మరికొందరు బ్రాహ్మణులు నూతన యజ్ఞోపవితలను ధరించారు. గోదావరి తీరాన గల మార్కండేయ ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక యజ్ఞోపవిత ధారణ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు నూతన యజ్ఞోపవితలను ధరించారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం రక్షాబంధన్ పండగ వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు,ఆడపిల్లలు తమ సోదరులకు రాఖీలు కట్టి, తీపి పదార్థాలను అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక మహిళ కౌన్సిలర్లు, ఇతర మహిళలు మంత్రి లక్ష్మ ణ్ కుమార్ కు రాఖీలు కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు క్షేత్రంలో పండగ సందడి కనిపించింది.

క్రీడా పోటీల్లో మెరిసిన ఆదర్శ కళాశాల విద్యార్థులు

ధర్మపురి, ప్రభాతవార్త.





జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 22న నిర్వహించిన జిల్లాస్థాయి ఆర్టీఐ పార్టీయ క్రీడా పోటీల్లో ధర్మపురి మండలం, మగ్గిడి ఆదర్శ కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారు.కళాశాలకు చెందిన శ్రీజ, బాష్మియా తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిం చారు. ఈ నెల 29, 30 తేదీల్లో నిర్మల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో వీరు పాల్గొననున్నారు. శ్రీజ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, బాష్మియా సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.ఈ సందర్భంగా వీరిని కళాశాల ప్రిన్సిపాల్ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్, అధ్యాపక బృందం అభినందించారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీలో కన్నాల ఆర్ఓబీ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ లెవల్ క్రాసింగ్‌ల వద్ద చేపడుతున్న పనుల పురోగతిని అదనపు కలెక్టర్ రెవెన్యూ రాములుతో కలిసి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కోయ హర్ష మాట్లాడుతూ, గౌరెడ్డి పేట, కన్నాల, కుందన్‌పల్లి ప్రాంతాల్లో చేపడుతున్న లెవల్ క్రాసింగ్ సంబంధిత రహదారి, ఆర్ఓబీ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తగ్గడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా పరిష్కారమవుతాయని తెలిపారు. పనుల పురోగతిలో



ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని, ఎలాంటి జాప్యానికి అవకాశం ఇవ్వకుండా పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఏడి సర్వేయర్ సోమేశ్వర్, ఆర్డీఓ గంగయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ భావ్‌సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రీ సర్వేని పకడ్బందీగా నిర్వహించాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ప్రతిరోజు రిపోర్టులు అందజేయాలి
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆధ్వర్యంలో తహసీల్దార్లు,గిర్దావర్లు,గ్రామ పాలనాధికారులకు రీ-సర్వే ప్రక్రియపై నిర్వహించిన సమగ్ర శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు.గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి భూ రికార్డులను నవీకరించడం,భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే ఈ రీ-సర్వే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.సర్వే ప్రారంభానికి ముందు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామ



సరిహద్దులు,ప్రభుత్వ భూములు,అటవీ ప్రాంతాలు,చెరువులు,రహదారులు, శ్మశానవాటికలు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి నమోదు చేయాలన్నారు.పాత గ్రామ పటాలు,సేత్వార్,టిప్పన్,ఖాస్రా పహాణిలతో పాటు ప్రస్తుత రికార్డులను పరిశీలించి ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌లు,ఫీల్డ్ రిజిస్టర్లను సిద్ధం చేయాలని నిర్దేశించారు.భూ కొలతలు పూర్తయిన తర్వాత యజమానుల సమక్షంలోనే హద్దులను నిర్ధారించి, అభ్యంతరాలు వస్తే నిర్ణీత వ్యవధిలో నిష్పక్షపాతంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. గ్రామ పాలనాధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని,గిర్దావర్లు రోజువారీ పర్యవేక్షణ చేయాలని,తహసీల్దార్లు మండల స్థాయిలో సమీక్షి ంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత,పంచాయతీ రాజ్,ఇరిగేషన్,అటవీ, సర్వే-ల్యాండ్ రికార్డుల శాఖల జిల్లా అధికారులు,మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగ అని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. శుక్రవారం రాఖీ పండుగను పురస్కరించుకుని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌కు ఆయన సోదరి డా. సమత రాఖీ కట్టారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని ప్రతిబింబించేలా రాఖీ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుందని, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.పవిత్రమైన రాఖీ పౌర్ణమి రోజున ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని



ఎమ్మెల్యే సంజయ్ కోరుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరూ రాఖీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు

ధర్మపురి అర్వింద్‌కు రాఖీ కట్టిన డాక్టర్ బోగ శ్రావణి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఆత్మీయంగా కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ సందర్భంగా అర్వింద్ ధర్మపురి అన్నగారికి రాఖీ కట్టి, ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరిన్ని విజయాలు కలగాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత,సింగం పద్మ, గడ్డల లక్ష్మి, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లలో ఘనంగా

రాఖీ పౌర్ణమి వేడుకలు

- నయనానందకరంగా శ్రీ మార్కండేయుని శోభాయాత్ర
- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



వస్త్ర పరిశ్రమకు కేంద్ర బిందువైన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూలు పౌర్ణమి (రాఖీ పౌర్ణమి) వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పద్మశాలి సంఘం, పద్మశాలి యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ మార్కండేయ దేవస్థానంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, డీఎస్పీ నాగేంద్ర చారి తదితరులు పాల్గొని శ్రీ మార్కండేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి స్వామివారి శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు.శ్రీ మార్కండేయ దేవస్థానం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, నేతన్న చౌక్, వెంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా తిరిగి దేవస్థానానికి చేరుకుంది. ఈ యాత్రలో భక్తుల 'జై మార్కండేయ.. జై జై మార్కండేయ' నినాదాలతో పట్టణ పురవీధులు మార్మోగాయి. మహిళల కోలాటాలు, యువకుల నృత్యాలు, భజన బృందాల కీర్తనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై కొలువుదీరిన శ్రీ మార్కండేయుని ఉత్సవ విగ్రహాలు భక్తులకు కనువిందు చేశాయి. మరో వాహనంపై ఏర్పాటు చేసిన చేనేత మగ్గంపై నేత కార్మికుడు ప్రత్యక్షంగా వస్త్రాన్ని నేసి మార్కండేయ స్వామికి సమర్పించిన దృశ్యం ఊరేగింపులో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసుల భారీ బందోబస్తు నడుమ ఈ యాత్ర విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో పద్మశాలి సంఘం, యువజన సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

బస్సులో కండక్టర్‌కు చోటు కరువు ?

- సీట్లలో కూర్చున్న వారికంటే నిల్చున్న వారే ఎక్కువ

చిగురుమామిడి, ప్రభాతవార్త :



ఆర్టీసీ బస్సులో రోజుకో విచిత్రం చూడాల్సి వస్తుంది. బస్సులో అనుకున్న రోజువారీ ప్రయాణికుల సంఖ్య కంటే పండుగ పూట ఇక చెప్పనక్కర లేదు. శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం లో చూసిన ఈ దృశ్యమే అందుకు ఉదాహరణ గా చెప్పుకోవచ్చు. ప్రయాణికుల రద్దీ ఎక్కువ అవడం వలన కండక్టరే బస్సు దిగి ప్రయాణికులు ఎక్కిన అనంతరం బస్సు ఎక్కిన తీరు అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. నిత్యం ప్రయాణికుల రద్ది పెరిగింది కానీ రద్దీ కి తగ్గట్టుగా బస్సులు నడపడం లేదని, బస్సుల సంఖ్య పెరగటం లేదని ఇటు ప్రయాణికులు అటు ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్లు అనుకుంటున్నారు. రోజు వారి డ్యూటీ లో నరకం చూస్తున్నాం అంటూ చెప్పకనే చెబుతున్నారు. అయినా ప్రతి బస్సులో కూర్చున్న ప్రయాణికుల కంటే నిల్చున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది.